RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER






ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 310 పేజీలు : 6 వెల: రూ : 2 శనివారం , 30- మార్చి 2024


# క్రియేటివిటీకా బాప్ ఈ చాయ్ పే చర్చ 2.0..

### సామాన్యుడు సెలబ్రిటీ అయిన ప్రస్థానం

ఒకరు టెక్కీ రెవల్యూషన్‌కి మొదటి దిక్సూచి. మరొకరు ఆ టెక్నాలజీని సామాన్యుడి అరచేతిలోకి చేర్చిన దార్శనికుడు. ఒకరు వ్యాపారవేత్త, మరొకరు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి సారధి. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్, భారత ప్రధాని మోదీ. వీళ్లిద్దరి మధ్య చాయ్ పే చర్చ జరిగితే ఎలా ఉంటుంది.. ఏయే అంశాలు ప్రస్తావనకొస్తాయి..? ఏయే ఎక్స్‌ట్రీమ్స్‌ని టచ్ చేస్తారు..? అసలు ఈసారి చాయ్‌పే చర్చతో మోదీ ఏం సాధించాలనుకున్నారు? క్రియేటివిటీని విచ్చలవిడిగా వాడెయ్యడంలో మోదీ తర్వాతే ఎవరైనా. 2014 నుంచి ఈ విషయాన్ని రుజువు చేస్తూ వస్తోంది మోదీ బెటాలియన్. పదేళ్ల కిందట మోదీ ఎలక్షన్ క్యాంపైన్‌ని సూపర్‌యాక్టివ్ మోడ్‌లోకి తీసుకెళ్లిన కాన్సెప్ట్ పేరు.. చాయ్ పే చర్చ.శాటిలైట్ టెక్నాలజీ సాయంతో ఒకేసారి వెయ్యి టీస్టాల్స్‌ని అనుసంధానం చేసి.. టీనీళ్లు చప్పరిస్తూ ఏకకాలంలో ఓటర్లతో ముచ్చట్లు పెట్టారు మోదీ. రైల్వే స్టేషన్‌లో టీ అమ్మిన్న మోదీ.. ఇవాళ ప్రైమ్‌మినిస్టర్ స్థాయికి చేరాడన్న మాటను జనంలోకి బలంగా తీసుకెళ్లగలిగారు. అదే చాయ్ పే చర్చ.. 2024లో మళ్లీ షురూ ఐంది. కాకపోతే.. ఇది పక్కా అడ్వాన్స్‌డ్ వెర్షన్. అప్పట్లో చాయ్ పే చర్చతో ఆమ్ ఆద్మీల మనసుల్ని కొల్లగొట్టి ఎన్నికల్లో సక్సెస్ సాధించారు. ఇప్పుడు యువ ఓటర్లను, ప్రత్యేకించి టెక్నలాజికల్ ప్రొఫెషనల్స్‌ని టార్గెట్ చేశారు. మైక్రోసాఫ్ట్ అధినేత, టెక్ దిగ్గజం బిల్ గేట్స్‌తో ప్రధాని మోదీ జరిపిన చాయ్ పే చర్చ.. నెక్స్ట్ లెవల్.అమ్మ ఆవు నుంచి.. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ దాకా.. డిజిటల్ పేమెంట్స్ నుంచి తృణధాన్యాల దాకా.. పబ్లిక్ ఇన్‌ఫ్రా నుంచి పర్యావరణ పరిరక్షణ దాకా.. అన్ని అంచుల్ని తాకుతూ అత్యంత ఆసక్తికరంగా సాగింది ఇద్దరి మధ్య చర్చాగోష్టి. టెక్నాలజీ వాడకంలో ఇండియన్స్ ఆర్ ది బెస్ట్ అని బిల్‌గేట్స్ ప్రశంసిస్తే.. దానికి కోరస్ పలికారు మోదీ. ఇండియాలో జరిగిన %+%-20 సదస్సులో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వాడకాన్ని గుర్తు చేశారు. వీఐపీ అతిథుల్ని రిసీవ్ చేసుకోవడంలో ఏఐ యాప్స్ ఎలా ఉపయోగించామో చెప్పుకొచ్చారు మోదీ. తన హిందీ ప్రసంగాల్ని కృత్రిమ మేథ సాయంతో



ప్రాంతీయ భాషల్లోకి తర్జుమా చేసిన విషయాన్ని కూడా బిల్ గేట్స్‌కి వివరించారు మోదీ. కానీ.. వికృతరూపం దాలుస్తున్న డీప్ ఫేక్ ఇష్యూ కూడా వీళ్లిద్దరి మధ్య చర్చకొచ్చింది. ఇదే సందర్భంలో నమో యాప్ ఎలా వినియోగించాలో గేట్స్‌కు వివరించారు.. అదే యాప్‌లో ఇద్దరూ సెల్ఫీ దిగారు.

# ఎమ్మిగనూరులో సీఎం జగన్..

## 'మేమంతా సిద్ధం' సభకు తరలివచ్చిన జనం..




వాస్తవ తెలంగాణ న్యూస్ : సీఎం జగన్ ఎమ్మిగనూరులో ఎన్నికల ప్రచారం చేశారు. మేమంతా సిద్ధం పేరుతో రాష్ట్రంలోని ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఈ బస్సుయాత్ర సాగనుంది. అయితే గతంలో సిద్ధం పేరుతో నిర్వహించిన ప్రాంతాల్లో కాకుండా మిగిలిన ప్రాంతాల్లో దీనిని చేపట్టనున్నారు. తొలిరోజు ఇడుపులపాయ నుంచి ప్రారంభమైన ఈ బస్సు యాత్ర రెండవ రోజు నంద్యాల చేరుకుంది. మూడవ రోజు కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం జగన్ పాల్గొన్నారు. ముందు ర్యాంప్ పై ప్రజలకు అభివాదం చేస్తే ముందుకు సాగారు. ఆ తరువాత తన పాలనాతీరు గురించి ప్రజలకు వివరించారు. 58 నెలల కాలంలో చేసిన అభివృద్ధిని, సంక్షేమాన్ని గురించి వివరంగా ప్రజలకు చెప్పారు. ఆ తరువాత మే 13న జరిగే కురుక్షేత్ర సంగ్రామంలో పెత్తందారులను ఓడించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. అన్ని వర్గాలకు అన్యాయం చేసిన చంద్రబాబు తోక కత్తిరించేలా ఓటు వేయాలన్నారు.ఐదేళ్లుగా మంచి చేస్తున్న ఈ ప్రభుత్వానికి రక్షా బంధన్ కట్టాలని పిలుపునిచ్చారు జగన్. విద్యార్థుల గురించి ఏమాత్రం ఆలోచన చేయని చంద్రబాబుకు ఓటేస్తారా.. లేక విప్లవాత్మక మార్పులు తెచ్చిన తనకు ఓటేస్తారా అంటూ ప్రశ్నించారు జగన్. పిల్లల భవిష్యత్తును మార్చే శక్తి ఓటుకు ఉంది. ఆలోచించి ఓటేయాలన్నారు. వ్యవసాయం దండగన్న పార్టీకి మద్దతు పలుకుతారా.. లేక రైతు బిడ్డకు ఓటేస్తారా మీరే తేల్చుకోవాలని పిలుపునిచ్చారు. చంద్రబాబుకు నా అని చెప్పుకోవడానికి ఏ వర్గం లేదన్నారు. ఆయన వర్గాలన్నీ పక్క రాష్ట్రంలో ఉన్నాయన్నారు. గత టీడీపీ పాలనలో ఒంటికి ఒక ఉద్యోగం అన్నారు.. లేకుంటే నిరుద్యోగ భృతి ఇస్తానన్నరు మీలో ఏ ఒక్కరికైనా ఇచ్చారా అని ప్రజలను అడిగారు. చంద్రబాబుకు చాలా మంది స్టార్ క్యాంపైనర్లు ఉన్నారని.. కానీ నాకు మాత్రం మీరే స్టార్ క్యాంపైనర్లని పేర్కొన్నారు. గత పాలనను చూసిన అక్కచెల్లెమ్మలు తనకు రాఖీ కట్టినట్లే, వైసీపీ ప్రభుత్వానికి కూడా రాఖీ కట్టండి అని కోరారు.



# భక్తులతో కిటకిటలాడిన మెదక్ చర్చి

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 29 : ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మెదక్ చర్చిలోశుక్రవారం గుడ్‌ఫ్రైడేసందర్భంగా వేలాది మంది భక్తులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఉదయం 11.30 గంటలకు శిలువను ఊరేగించిన అనంతరం మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రార్ధనలు జరిగాయి. ప్రత్యేక ప్రార్ధనల మధ్య భక్తులు గురువుల ఆశీర్వాదాలు పొందారు.శుభ శుక్రవారం ఏసుక్రీస్తు ప్రాణత్యాగం చేసిన రోజు. శిలువకు తనకు తానే లోక పాపములను పోగొట్టుటకు శిలువ ఎక్కాడు. ఆ దినమున పలికిన 7 ప్రవచనాలను భక్తులు ధ్యానం చేయడం ఈ రోజు ప్రత్యేకత. చర్చి ప్రేసీబేటరీ ఇన్‌చార్జి రెవరెండ్ శాంతయ్య దైవ సందేశం చేశారు.ఏసు శిలువ వేయబడిన తర్వాత తన చివరి ఏడు మాటల గురించి భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా ఏసయ్య భక్తి గీతాలు ఆలపించారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా మెదక్ డయాసిస్ పరిధిలోని పలు జిల్లాల నుంచి క్రైస్తవులు భారీగా తరలిరావడంతో చర్చి ప్రాంతం కిటకిటలాడింది.

# కేంద్రంలో ప్రభుత్వం మారిన తర్వాత..

## ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసిన వారిపై చర్యలు: రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ: కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో ప్రభుత్వం మారిన తర్వాత ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసిన వారిపై తప్పకుండా చర్యలు ఉంటాయని అన్నారు. ఈ మేరకు అధికార బీజేపీని, ఆ పార్టీ చెప్పినట్లుగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ సంస్థలను పరోక్షంగా ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీకి రూ.1800 కోట్ల ఆదాయపు పన్ను నోటీసు అందడంపై రాహుల్ గాంధీ స్పందించారు. 'ప్రభుత్వం మారినప్పుడు, ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్న వారిపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాం. మళ్లీ ఇలాంటివి చేసే ధైర్యం ఎవరూ చేయని విధంగా చర్యలుంటాయి. ఇది నా హామీ' అని ఎక్స్‌లో పేర్కొన్నారు.కాగా, ఆదాయపు పన్ను వంటి కేంద్ర శాఖలు బీజేపీ ఆదేశాల మేరకు పనిచేస్తున్నాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. తమకు జారీ చేసిన పన్ను డిమాండ్ల రద్దు కోసం సుదీర్ఘ న్యాయపోరాటానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతున్నదని తెలిపారు. ఐటీ నోటీస్‌ను 'ఉగ్ర పన్ను'గా కాంగ్రెస్ పార్టీ అభివర్ణించింది.

# హైలైట్స్

## వచ్చే రెండు నెలలు అగ్ని గుండమే



ఈసారి వేసవి ఫిబ్రవరిలోనే ఎంట్రీ ఇచ్చిందా అనిపిస్తోంది. ఫిబ్రవరి ఎండింగ్ నుంచే దేశంలోని పలు రాష్ట్రాల్లోఎ ఎండ తీవ్రత పెరిగింది. అడపాదడపా కొన్నిచోట్ల వానలు పడినా వేడి ఏమాత్రం తగ్గలేదు. మార్చినెల ముగుస్తోంది.. ఈ నెలలో కూడా సూర్యుడు రోజు రోజుకీ తన ప్రతాపాన్ని పెంచుతున్నాడు. ఇక రానున్న రెండు నెలలూ భగభగలే అంటున్నారు వాతావరణశాఖ అధికారులు. ఈ క్రమంలో అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు వైద్యులు. అవసరమైతే తప్ప ఇంటినుంచి బయటకు వెళ్లరాదని సూచించారు.ఇప్పటికే దేశవ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. చాలా ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటిపోయాయి. సాధారణంతో పోలిస్తే 2 నుంచి 3 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయి. తెలంగాణతోపాటు తమిళనాడు, కర్ణాటక, కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాల్లో వేడి సెగలు రేగుతున్నాయి. గత రెండు నెలలకు సంబంధించి ఈ రాష్ట్రాల్లో అత్యంత లోటు వర్షపాతం కొనసాగుతున్నట్టు వాతావరణ శాఖ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. తీవ్ర వర్షాభావం,అధిక వేడి ఉండే ఎల్‌నినో పరిస్థితులు జూన్ వరకు కొనసాగే అవకాశం కనిపిస్తోందని.. వచ్చే రెండు నెలలు ఎండలు మరింత తీవ్రతరం కావచ్చని వాతావరణ నిపుణులు చెప్తున్నారు. కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ ఇప్పటికే హెచ్చరికలు కూడా జారీ చేశాయి.అత్యవసరమైతే తప్ప మధ్యాహ్న సమయంలో బయట తిరగకూడదని, ఆరు బయట అధిక శారీరక శ్రమతో కూడిన పనులు చేయకూడదని వైద్యులు సూచిస్తున్నారు. వీలైనంత మేర నీటిని తాగుతూ ఉండాలని, శరీరం చల్లగా ఉండేలా చూసుకోవాలని వివరిస్తున్నారు. జిమ్‌లు, బయటా వ్యాయామాలు చేసేవారు కూడా జాగ్రత్తగా ఉండాలని.. డీహైడ్రేషన్, ఇతర పరిస్థితుల వల్ల ఆరోగ్యం ఒక్కసారిగా దెబ్బతినవచ్చని హెచ్చరిస్తున్నారు. తెలంగాణలో చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే 2 డిగ్రీలు అధికంగా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వాతావరణంలో తేమశాతం పెరగడంతో ఉక్కపోత కూడా తీవ్రంగా ఉందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

## ఏపీలో టీడీపీ ఫైనల్ అభ్యర్థుల జాబితాను విడుదల



ఇప్పటి వరకు ప్రకటించని పెండింగ్ లో ఉన్న పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలకు సంబంధించిన అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్ లో అధికారమే లక్ష్యంగా టీడపీ ముందుకు సాగుతోంది. ఎన్డీయేతో పొత్తు పెట్టుకుని ఎన్నికల శంఖారావాన్ని మోగించింది. మొన్నటి వరకు చిత్తూరు జిల్లాలో పర్యటించిన టీడీపీ అధినేత చంద్రబాబు, ప్రస్తుతం కర్నూలు జిల్లా బనగాన పల్లెలో ప్రచారం నిర్వహింస్తున్నారు. ఈ క్రమంలోనే తెలుగుదేశం పార్టీ మొత్తం 144 అసెంబ్లీ, 17 లోక్ సభ స్థానాలకు గాను ఇప్పటి వరకు 139 మంది శాసనసభ, 13 లోక్ సభ అభ్యర్థులను ప్రకటించింది.

మిగిలిన 9 అసెంబ్లీ, 4 లోక్ సభ స్థానాలకు క్యాండిడేట్ల జాబితాను విడుదల చేసింది. గత కొంత కాలంగా చీపురు పల్లి నుంచి గంటా శ్రీనివాసరావు పోటీ చేయాలని నిర్ణయించినప్పటికీ చివరికి ఆ స్థానాన్ని కళా వెంకట్రావుకు కేటాయించారు. ఈ సీటుపై కళా వెంకట్రావు వర్గం ఆందోళనలు కూడా చేసింది. అలాగే కదిరి నియోజకవర్గంలో ముందుగా యశోద పేరును అనుకున్నప్పటికీ ప్రస్తుతం మాజీ ఎమ్మెల్యే ప్రసాద్ కు అవకాశాన్ని ఇచ్చింది.

**అసెంబ్లీ అభ్యర్థులు..**

**రాజంపేట- సుగవాసి సుబ్రహ్మణ్యం**
**అనంతపురం అర్బన్- దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్**
**కదిరి- కందికుంట వెంకట ప్రసాద్**
**ఆలూరు- వీరభద్ర గౌడ్**
**గుంతకల్లు- గుమ్మనూరు జయరామ్**
**చీపురుపల్లి- కళా వెంకట్రావు**
**భీమిలి- గంటా శ్రీనివాసరావు**
**పాడేరు- కె. వెంకటరమేశ్ నాయుడు**
**దర్శి- గొట్టిపాటి లక్ష్మి**

**పార్లమెంట్ అభ్యర్థులు..**

**కడప- భూపేష్‌రెడ్డి**
**అనంతపురం- అంబికా లక్ష్మీనారాయణ**
**ఒంగోలు- మాగుంట శ్రీనివాసులురెడ్డి**
**విజయనగరం- కలిశెట్టి అప్పలనాయుడు**

# గుడ్ ఫ్రైడే వేడుకలలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి





రామంతపూర్, మార్చి 29( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ డివిజన్ శ్రీ రమణపురం చర్చి లో గుడ్ ఫ్రైడే వేడుకలలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని తన అమూల్యమైన సందేశాన్ని అందించారు. క్రైస్తవులందరూ దేవుడిగా ఆరాధించే ఏసుక్రీస్తుకు శిలువ వేసిన రోజే గుడ్‌ఫ్రైడే అని క్రిస్టియన్స్ కు ఎంతో పవిత్రంగా భావించే రోజు గుడ్ ఫ్రైడే. గుడ్ ఫ్రైడే అంటే దేవుని శుక్రవారం అని నమ్ముతారు. శత్రువుని కుడా ప్రేమతో క్షమించాలని ,ప్రతి ఒక్కరు అయన బాటలోనే నడవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో క్రైస్తవ మతపెద్దలు , బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# ప్రజా దర్బార్ విజ్ఞప్తులను మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లిన పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్, మార్చి 29( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రజా దర్బార్ కు విశేష స్పందన లభిస్తుంది. ప్రజా దర్బార్ లో స్వీకరించిన విజ్ఞప్తులను పరమేశ్వర్ రెడ్డి సంబంధిత మంత్రులు, ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయిస్తున్నారు. అందులో భాగంగా మంత్రి సీతక్కను పరమేశ్వర్ రెడ్డి కలిసి వడ్డీ లేని రుణాలు, మహిళా సంక్షేమం, మహిళా సాధికారత, తదితర అంశాలకు సంబంధించిన ప్రజా దర్బార్ విజ్ఞప్తుల గురించి వివరించారు.

# దుకాణాలకు అదనపు సమయం ఇచ్చేలా చూడండి

## డీసీపీ పద్మజ కి ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి వినతి

ఉప్పల్, మార్చి 29( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ శాసన



సభ్యులు,మల్కాజ్ గిరి డీసీపీ పద్మజ ని మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ సంబందిత దుకాణాలను ముందుగానే మూసివేసేలా జిహెచ్ఎంసీ , పోలీసు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని ముస్లింలకు రంజాన్ సందర్భముగా ఉపవాస దీక్షలో ఉండటం వల్ల ఇబ్బంది పడుతున్నారని ఈ సమస్యపై ఎమ్మెల్యే డీసీపీ కి వివరించారు సమస్యపై సానుకూలంగా స్పందించిన డీసీపీ పద్మజ సంబందిత అధికారులతో మాట్లాడి ఏటువంటి ఇబ్బందులు కలగకుండా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉప్పల్ నియొజకవర్గ మైనార్టీ అధ్యక్షులు భద్రుద్దీన్ ,మొహమ్మద్ అలీ ,నవాజ్ ,గౌరవ్ చావ్లా ,జావీద్ తదితరులు పాల్గోన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**-విద్యుత్ శాఖ ఏఈ బి కిరణ్ కుమార్**

ఉప్పల్, మార్చి 29 ( వాస్తవ తెలంగాణ ): శాఖపరమైన మరమ్మత్తుల కారణంగా ఈనెల 30వ తేదీ శనివారం వివిధ ప్రాంతాల్లో ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ ఆపరేషన్ బి కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 11 కె.వి ఉప్పల్ ఫీడర్ పరిధిలో ఉదయం 7 గంటల నుండి 7:30 గంటల వరకు లక్ష్మారెడ్డి కాలనీ, రాఘవేంద్ర కాలనీ, సబ్ రిజిస్టర్ ఆఫీస్ లైన్, సాయి నగర్ కాలనీ, హనుమసాయి నగర్, సూర్య నగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. అలాగే11 కె.వి సరస్వతి కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 7.30 గంటల నుండి 8 గంటల వరకు సరస్వతీ కాలనీ, ఆర్టిఏ ఆఫీస్ లైన్, మెట్రో షాపు లేన్, ఎస్వీఎం హెూటల్, నాగోల్ రోడ్లో ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. 11 కె.వి హెచ్ఎండిఏ ఫీడర్ పరిధిలో ఉదయం 8 గంటల నుండి 8:30 గంటల వరకు హెచ్ఎండిఏ లేఅవుట్, ఉప్పల్ భగాయత్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ కిరణ్ కుమార్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు, వ్యాపారస్తులు, పారిశ్రామికవేత్తలు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఇఫ్తార్ విందు లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి




ఉప్పల్, మార్చి 29 ( వాస్తవ తెలంగాణ ): పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉప్పల్ గణేష్ నగర్ ముస్లిం మైనారిటీ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఇచ్చిన ఈఫ్తార్ విందు లో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఖాదర్ పాష ,ఖాదర్ వలి ,మస్తాన్ వలి ,ఖాజా వాలి అబ్దుల్ సత్తార్ ,షైక్ బాషా ,రాన్ బాషా ,దస్తగిరి బాషా ,హస్సేన్ ,బాషా సాహెబ్ ,నాయబ్ రసూల్ ,కాసిం సాహెబ్ ,ఖాసీం వలి తదితరులు పాల్గొన్నారు

# శ్రీ రమణపురంలో పర్యటించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి





ఉప్పల్, మార్చి 29 ( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ డివిజన్ శ్రీ రమణపురం కాలనీలోని ఇండస్ట్రియల్ ఏరియా లో శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కాలనీవాసులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఇండస్ట్రియల్ ఏరియా నుంచి వచ్చే మురికి నీటి పైప్ లైన్ పగిలి కాలనీ లో స్తంభించిపోవటం తో అనారోగ్యం, భరించలేని వాసన పాలతున్న కాలనీ వాసుల సమస్య మేరకు స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీ లో ఉన్న సమస్యలను అతి త్వరలోనే పరిష్కరిస్తానని సంబందిత అధికారులతో మట్లాడారు. ఎమ్మెల్యే కాలనీవాసుల సమస్యలను తీరుస్తానని పేర్కొనడంతో కాలనీవాసులు ధన్యవాదాలు తెలిపి ఆనందంతో హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమం లో కాలనీ జనరల్ సెక్రటరీ జి. బి.సాయి, రత్నాకర్ కాలనీ గౌరవ అధ్యక్షులు,ప్రతాప్ రెడ్డి, చిన్నా రెడ్డి,లక్ష్మా రెడ్డి, స్వర్ణ జ్యోతి ,నరేష్,సాయిలు పాల్గోన్నారు.

# చిలుకానగర్ లో ఘనంగా

## తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం



-డివిజన్ అధ్యక్షులు పబ్బతి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో

చిలుకానగర్, మార్చ్ 29( వాస్తవ తెలంగాణ ): తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఉప్పల్ నియోజకవర్గం చిలుకానగర్ డివిజన్ లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు డివిజన్ అధ్యక్షులు పబ్బతి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి ప్రొఫెసర్ జ్యోత్స్న, శరత్ గూడపాటి హాజరై తెలుగుదేశం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత మల్కాజ్‌గిరి పార్లమెంట్ అధ్యక్షులు సాయి నాగార్జున, ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షులు బజారు హేమంత్ గౌడ్, అనిల్, శివ కేపి, సాయి మనోజ్ , సీనియర్ నాయకులు ఇమామ్, బంక రమేష్, డాక్టర్ రామ్ బాబు తదితరులు హాజరయ్యారు.

# పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే వేముల



రామన్నపేట – వాస్తవ తెలంగాణన్యూస్ : నల్గొండ జిల్లాలో వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారిని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శుక్రవారం పరామర్శించారు. కట్టంగూరు మండలం ఈదులూరుకు చెందిన బెల్లి వెంకన్నను, నార్కెట్ పల్లి మండలం చిప్పలపల్లికి చెందిన మల్లారెడ్డిని, రామన్నపేట మండలం ఉత్తటూరుకు చెందిన గార నరేష్ ను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఐటిపాములకు చెందిన వృద్ధురాలిని, బ్రహ్మచారిని పరామర్శించారు.

# నేడు హబ్సిగూడ సెక్షన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**-విద్యుత్ శాఖ ఏఏ ఈ ఎన్. రాంరెడ్డి**



హబ్సిగూడ, మార్చి 29( వాస్తవ తెలంగాణ ):శాఖపరమైన మరమ్మత్తుల కారణంగా ఈనెల 30వ తేదీ శనివారం హబ్సిగూడ సెక్షన్ పరిధిలో విద్యుత్ సరఫరకు అంతరాయం కలుగుతుందని హబ్సిగూడ విద్యుత్ శాఖ ఏ ఏ ఈ ఎన్ రాంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11 కె.వి స్నేహపురి కాలనీ ఫీడర్,33/11 కె.వి.ఐ.సి సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 7:30 గంటల నుండి 8:00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. స్నేహపురి కాలనీ వీఎస్టీ కాలనీ శ్రీనగర్ కాలనీ భవాని నగర్ సీట్ నెంబర్ 3 నుండి 5 వరకు నాచారం మెయిన్ రోడ్డు పరిధిలో ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఉండదని వివరించారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఏఏ ఈ ఎన్ రాంరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# సాయి యాదాద్రి సేవాశ్రమం నాల్గవ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయండి



రామన్నపేట – వాస్తవ తెలంగాణ న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరు గ్రామంలోని వృద్ధాశ్రమం లో శనివారం జరిగే సాయి యాదాద్రి సేవాశ్రమం నాల్గవ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని సేవాశ్రమం అధ్యక్షులు దెబ్బడి అశోక్, ప్రధాన కార్యదర్శి జే వై శెట్టి లు శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయి యాదాద్రి సేవాశ్రమం నాలుగు వసంతాలు పూర్తి చేసుకోని ఐదవ సంవత్సరం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా వారు దాతలకు , శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలోని నిరాశ్రయులైన వృద్ధులకు ఆశ్రయం కల్పించి, నిరుపేదలైన విద్యార్థులకు చేయూత నందించి సేవలందిస్తున్నామన్నారు. శనివారం ఉదయం తొమ్మిది గంటలకు భగవద్గీత పారాయణం, పదకొండు గంటలకు వికలాంగులకు నిత్యావసర వస్తువులు, ఔషదాలు, మరియు దుప్పట్ల పంపిణీ, మధ్యాహ్నం పన్నెండు గంటలకు ఎలక్ట్రానిక్, మరియు ప్రింట్ మీడియా మిత్రులకు ప్రమాద భీమా పత్రాలను పంపిణీ చేసామన్నారు. గ్రామ ప్రజలు, అభిమానులు వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# తెలుగుదేశం పార్టీ 42 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :చీరాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 42 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చీరాల తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ మద్దులూరి మాలకొండయ్య పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించారు. అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం అందించిన పార్టీ తెలుగుదేశం పార్టీ , అలాంటి పార్టీలో మనమందరం ఉండటం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం,జనసేన, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు జగనన్న బస్సు యాత్రకు మేము సిద్ధం అంటూ బయలుదేరిన మూసానపల్లి వైసీపీ నాయకులు.



ఆలూరు మార్చి 29 సుధీనం న్యూస్:ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా బస్సు యాత్రలో ఎమ్మిగనూరులో నిర్వహించు బహిరంగ సభకు ఆలూరు నియోజకవర్గ పరిధిలోని మూసానపల్లి గ్రామం నుండి ఆలూరు నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ విరుపాక్షి ఆదేశాల మేరకు భూసాన్పల్లి మాజీ సర్పంచ్ సోమశేఖర నాయుడు ఆధ్వర్యంలోభారీగా వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా ఎమ్మిగనూరుకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సోమశేఖర్ నాయుడు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం లో విరుపాక్షి విషయమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని రెండవసారి గద్దెనెక్కించడమే బాధ్యతగా తీసుకొని మేమంతా ఐక్యమత్యంతో ఆలూరు నియోజకవర్గం లో వైసీపీ పార్టీ విజయం కోసం శాయి శక్తుల కృషి చేస్తామని ఆయన తెలియజేశారు . ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# క్రికెట్ బెట్టింగ్ పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం

**పిట్లం ఎస్ఐ నిరేష్ కుమార్**



పిట్లం సుధీనం న్యూస్: క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకుల భరతం పడతామని ఎస్సై నిరేష్ కుమార్ స్పష్టం చేశారు. అమాయక ప్రజలను , యువకులను లక్ష్యం చేసుకుని ఎక్కువ డబ్బు సంపాదించుకోవచ్చని ఆశలు రేకెత్తించే బెట్టింగ్ నిర్వాహకులు ప్రజలను మోసగిస్తే కఠినంగా శిక్షిస్తామని ఆయన హెచ్చరించారు. ప్రస్తుతం ఐపీఎల్ క్రికెట్ నేపథ్యంలో పిట్లం మండల కేంద్రంతో పాటు గ్రామాలలో ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి నిఘా వుంచి విస్తృత తనిఖీ చేస్తామన్నారు. అమాయకుల బలహీనత అసరాగా చేసుకుని బెట్టింగ్‌కు పాల్పడినా, ప్రోత్సహించినా ఉపేక్షించబోమన్నారు. పిట్లం లో ఎక్కడైనా బెట్టింగ్ జరుగుతున్నట్టు తెలిస్తే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని కోరారు. బెట్టింగ్‌పై సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## సెక్రెడ్ హార్ట్ చర్చి లో ఏసుప్రభు వేషధారణతో గుడ్ ఫ్రైడే వేడుకలు

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు )శుక్రవారం రోజు స్థానిక సెక్రెడ్ హార్ట్ చర్చి లో గుడ్ ఫ్రైడే ను పురస్కరించుకొని అలనాడు యేసు ప్రభువు పొందిన శిలువ పాటులను స్మరించుకుంటూ స్థానిక సెక్రెడ్ హార్ట్ చర్చి నందు యేసు పొందిన శ్రమలను స్వరింపచేస్తూ ఏసుప్రభు వేషధారణతో నాటకం రూపంలో సమస్త క్రైస్తవులకు తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో సెక్రెడ్ హార్ట్ చర్చి విచారణ గురువు రేవ రివరెండ్ ఫాదర్ గాలి రాయప్ప రెడ్డి, మరియు సేంట్ కేర్ పాఠశాల ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ డొనీమిక్, రెవరెండ్ ఫాదర్ రాజశేఖర్, పాల్గొని దేవుని వాక్యములను తెలియజేయడం జరిగింది యొక్క శిలువ ర్యాలీ చర్చి సమీపంలో ఈ ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీలో గోదావరిఖని లార్దనగర్ ఎన్ టి పి సి 8 ఇంక్లైన్ కాలనీ రామగుండం నుండి అధిక సంఖ్యలో క్రైస్తవ ప్రజలు పాల్గొనడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో చర్చి కమిటీ సభ్యులు గాలి ప్రిన్సెస్, ఎం జోజి, ఎం గ్రాజ్వియర్, కే ప్రభుదాస్, హరి ప్రసాద్, ఉదయ్ కిరణ్, విద్యాసాగర్, జాన్,




అనురాజ్, డి శ్రీనివాస్, తెరిస్సా, జ్యోతివాణి, యొక్క ర్యాలీలో అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొని దేవుని యొక్క కృపావరములు పొందడం జరిగినది.

## ముఖ్యమంత్రిని కలిసిన నిర్మల రెడ్డి



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్, డిసిసి అధ్యక్షురాలు నిర్మల రెడ్డి తన కుమారుడు భరత్ రెడ్డి తో కలిసి హైదరాబాదులో శుక్రవారం ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగానే కలిసినట్లు నిర్మలారెడ్డి తెలిపారు. మెదక్ పార్లమెంట్ ఎలక్షన్ లో విజయానికి అందరూ కృషి చేయాలని ముఖ్యమంత్రి సూచించినట్టు తెలిపారు పార్లమెంట్ అభ్యర్థి విజయానికి ముఖ్యంగా బాధ్యతలు ఉన్నవారు కష్టపడాలని విజయానికి కృషి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

## తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు )స్థానిక గాంధీ నగర్ లోని సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ కేంద్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావం దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ రామగుండం మున్సిపల్ అధ్యక్షులు కోటగిరి పాపయ్య అధ్యక్షతన నిర్వహించినారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రామగుండం నియోజకవర్గ ఇన్చార్జ్ పెద్దపల్లి సత్యనారాయణ విచ్చేసి తెలుగుదేశం పార్టీ పతాకావిష్కరణ చేశారు. అనంతరం పెద్దపల్లి పార్లమెంట్ టిఎన్టియుసి అధ్యక్షులు మోదిగంటి దామోదర్ రెడ్డి స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం 42వ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయలు ఏడుకొండలు కేకును కట్ చేసి నాయకులకు తినిపించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దశ నుండి ఇప్పటివరకు జరిగిన పరిణామాలను నెమరు వేసుకుంటూ ప్రజలందరూ రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి సంగేపు రాజు , రాష్ట్ర నాయకులు గుండబోయిన ఓదెలు కంది చంద్రయ్య పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు ఎండి వాజిద్ పాలకుర్తి మండల పార్టీ అధ్యక్షులు ఎర్రం అంకిరెడ్డి పార్టీ నాయకులు చిటికెల రాజలింగం పెగడపల్లి రాజనర్స్ కంది చందు రాష్ట్రమహిళా నాయకురాలు నా రెడ్డి స్వరాజ్యం కోసి నర్మద తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి కరిగిపోతుంది



**ప్రభుత్వ భూమిలోంచి విచ్చల విడిగా మట్టి తరలింపు పట్టించుకోని ప్రభుత్వ అధికారులు**

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ మున్సిపల్ పరిదిలోని 10 వ వార్డు వెంకటాపుర్ (పిటి) శివారులోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 164.165.166.భూమి నుండి రాత్రి వేళలో విచ్చల విడిగా ప్రభుత్వ భూమి లోంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్నరు, రెండు గ్రామాలలో చెరువులు, కుంటల నుంచి అక్రమంగా మట్టిని జెసిబి సహాయంతో టిప్పర్ల లో మట్టిని తరలిస్తున్నారు, కపాడల్సిన ప్రభుత్వ అధికారులు మామూళ్ల మత్తులో నిద్ర పోతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు, తమ గ్రామాల చెరువులను అదికారులు సందర్శించి మట్టి మాఫియా చేస-్తున్న ఆ నాయకుడిపై ఇప్పటి వరకు ఒక్క కేసు నమోదు చేయలేదని గ్రామస్తులు మండి పడ్డారు, తన మట్టి మాఫియాకు అడ్డు రాకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అధికారులకు బహుమతులు , విందులు ఇస్తు పబ్బం గడుపుకుంటు లక్షలు సంపాదిస్తున్నాడని తన మట్టి మాఫియా దందాకు ఇబ్బంది కలుగకుండా పార్టీ లు మ స్థానిక ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తున్నాడని , ఒక పక్క మెదక్ జిల్లా కలెక్టర్ అక్రమ మట్టి రవాణా పై ఉక్కు పదం మోపుతుంటే స్థానిక అదికారులు మాత్రం లంచాలకు అలవాటు పడి ఇటు వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని ఆరోపిస్తున్నారు, రాత్రి పగలు అని తేడా లేకుండా టిప్పర్ల ద్వారా అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు . అధికారులు పట్టించుకోకపోవడంతో ఇష్ట రాజ్యాంగ మట్టిని రవాణా చేస్తున్నారు. ఇలాగే కొన్ని రోజులు మట్టి రవాణా చేస్తే భూగర్భ జలాలు అడుగంటుకపోయి నీరు దొరకని పరిస్థితి వస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి అక్రమ మట్టి రవాణాను ఆపాలని గ్రామ-స్తులు కోరుతున్నారు అంతేకాకుండా అంత పెద్ద పెద్ద గుంతలు తీయడం వల్ల నోరులేని మూగజీవాలు, పశువులు నీళ్ల తాగడానికి వెళ్లి అందులో పడి చనిపోయే అవకాశాలు ఉన్నాయి కాబట్టి ఉన్నతాధికారులు స్పందించి మట్టినీ అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళతానని గ్రామస్తులు రైతులు హేచ్చారించరు ఇటువంటి అక్రమాలు మరోసారి జరగకుండా చూడాలని ఉన్నత అధికారులను కోరుతున్నట్లు మీడియా సమావేశంలో రైతులు , గ్రామస్తులు తెలియజేశారు

## సంగారెడ్డి: ఉమ్మడి మెదక్ లోకసభ ఎన్నికల్లో టిఆర్ఎస్ విజయం ఖాయం.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :లోకసభ ఎన్నికల్లో మెదక్ పార్లమెంట్ నుంచి ఉమ్మడి జిల్లాలో మరోసారి బి.ఆర్.ఎస్ భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నరహరి రెడ్డి అన్నారు. సంగారెడ్డిలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొంతమంది అసత్య ప్రచారాలతో ముందుకెళ్తున్నారని ఆయన ఆరోపించారు బిజెపి రఘునందన్ రావు హద్దులేకుండా అర్థం లేకుండా మాట్లాడడం సరైనది కాదని ఆయన మండిపడ్డారు. ఓటమి భయంతో ఆయనకు ఆవేశపూరితమైన మాటలు వస్తున్నాయని రఘునందన్ రావు విమర్శలు ఎక్కువ చేస్తున్నారని ఆరోపించారు. రఘునందన్ రావు అంబేద్కర్ చౌక్ వద్ద బట్టలు ఊడదీసి కొడతా అనడం సరైన పద్ధతి కాదని నరహరరావు కొనియాడారు. ఈ సమావేశంలో సి డి సి మాజీ చైర్మన్ విజయేందర్ రెడ్డి నాయకులు



పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గ బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లాబర్ది సంపర్క్ అభియాన్ కార్యక్రమం

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు )గోదావరిఖని జనగామ మండలం 29వ డివిజన్ బాపూజీ నగర్ లో ఈరోజు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమనికి బీజేపీ దళిత మోర్చా జాతీయ కార్యదర్శి యస్ కుమార్ పాల్గొన్నారు ఈసందర్బంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా లబ్ది పొందిన లబ్ది దారులను కలిసి వారితో మాట్లాడుతూ దేశంలో భారత ప్రధాని నరేంద్రమోదీ పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని సబ్ కా సాథ్ సాబ్ కా వికాస్ సబ్ కా విశ్వాస్ సబ్ కా ప్రయాస్ స్ఫూర్తితో పేదల కష్టాలను తగ్గించి వారి జీవితాలను సుఖమయం చేసే పతకాలను ఈ 10 ఏండ్లలో నిరంతరం అమలు చేసారని తెలిపారు పేదరిక నిర్ములన పేరుతో ప్రతి పక్షాలు రాజకీయాలు చేసాయి కానీ అందుకు ఎలాంటి కార్యాచరణ విధానాన్ని రూపొందించలేదని కానీ మోదీ ప్రధాని అయ్యాక పేదలు,యువత,రైతులు,మహిళల కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు బీజేపీ జనగామ మండల అధ్యక్షులు మామిడి సంపత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ లాబర్ది కన్వీనర్ బీజేపీ జిల్లా ఉ



పాధ్యక్షురాలు మాతంగి రేణుక,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్,విట్టల్ నగర్ మండల అధ్యక్షులు అడ్డురి రాజేష్,అడ్డగుంటపల్లి మండల అధ్యక్షులు అరిగెల శ్రావణ్ కుమార్,నాయకులు కుమ్మరి మల్లేష్,సల్ల వేణు రెడ్డి,దుబ్బాసి లక్ష్మణ్,83వ పోలింగ్ బూత్ అధ్యక్షులు వడ్డేపల్లి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా రేపటితో ముగియనున్న పదవ తరగతి పరీక్షలు



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లాలో ఈనెల 18వ తేదీ నుంచి ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు రేపిడితో ముగియనున్నాయి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఏప్రిల్ మూడవ తేదీ నుంచి మూల్యాంకన నిర్వహిస్తున్నామని సూచించారు. పరీక్ష రాసిన విద్యార్థులు వేసవి సెలవులలో ఇబ్బందులు లేకుండా ఇంటి దగ్గర ఉండి పై చదువుల కోసం మంచి బోధన మంచి విద్యతో పాటు క్రమశిక్షణ నేర్చుకోవాలని తెలిపారు. విద్యార్థులకు తల్లిదండ్రులు కూడా సహకరించాలని మంచి విద్యపై బోధనపై శ్రద్ధ చూపించాలని ఆయన తెలిపారు.

## ఉమ్మడి మెదక్ జిల్లా ఎంపీ అభ్యర్థులు ముగ్గురు పటాన్చెరు నీ పద్యం వా రే.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లా ఉమ్మడి మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో బరిలో దిగుతున్న మూడు పార్టీల అభ్యర్థులు పటాన్చెరు నేపథం కలిగి ఉన్నవారు. మెదక్ పార్లమెంట్లో పటాన్చెరువు నియోజకవర్గం ఒకటిగా బిజెపి అభ్యర్థి. రఘునందన్ రావు జర్నలిస్టుగా న్యాయవాదిగా, పటాన్చెరువు నుండి ఆధిపత్యం చేయగలిగారు టిఆర్ఎస్ లో ఉన్నప్పుడు పటాన్చెరువు ఉండి టిఆర్ఎస్ లో కూడా కీలక పదవులు చేసి పటన్ సర్వే అని తెలిపారు. అలాగే కాంగ్రెస్ అభ్యర్థి చిట్కుల్ గ్రామం ఇటీవల సర్పంచ్ గా పనిచేశారు. ఆయన పౌర్ణమి ఎలక్షన్లలో బీఎస్పీ పార్టీ నుంచి ఎమ్మెల్యే పదవికి పోటీ చేయగా టిఆర్ఎస్ అభ్యర్థి పై ఓడిపోవడం జరిగినది ప్రస్తుతం మెదక్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచారు. బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి పటాన్చెరువు నియోజకవర్గం లోని తెల్లాపూర్ లో స్థిరనివాసం ఏర్పరచుకున్నారు. ఆయన గతంలో సంగారెడ్డి జిల్లాలో డిప్యూటీ కలెక్టర్గా పని చేయడం జరిగినది అలాంటప్పుడు ముగ్గురు పార్లమెంట్ అభ్యర్థులు పటానె-చ్రువు ప్రాంతానికి చెందిన వారు కాబట్టి పోటీ తత్వం కీలక అంశంగా మారినది.

## రాజ్యాంగ రక్షణ కోసం పూలే అంబేద్కర్ జన జాతరలు బైక్ యాత్రలు మనువాద బిజెపిని ఓడిస్తేనే రాజ్యాంగానికి రక్షణ

**కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్**

వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి పవన్ :సంగారెడ్డి పట్టణం లో పూలే అంబెద్కర్ జన జాతర కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్బంగా కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో జరిగే పూలే అంబెద్కర్ జన జాతరాలను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు రాజ్యాంగ రక్షణ కోసం మహానియులు పూలే అంబేద్కర్ జయంతుల సందర్బంగా జన జాతరలు బైక్ యాత్రలను నిర్వహించడం జరుగుతుందని గత పది సంవత్సరాలలో రాజ్యాంగంపై పెద్ద ఎత్తున దాడి జరిగిందని అన్నారు మౌలిక సూత్రాలు ప్రజాస్వామ్యం లౌకిక తత్వం స్వేచ్ఛ సౌబృతత్వం లేకుండా చేస్తుంది అన్నారు ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటుపరం చేస్తూ రిజర్వేషన్ రద్దుకు పెద్ద ఎత్తున కుట్రకు పాల్పడిందని ఇది సామాజిక న్యాయం గొడ్డలు పెట్టు లాంటిదని అన్నారు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం రద్దు చేస్తాం అని బిజెపి ఆర్ఎస్ఎస్ అంటున్నాయి వాటిని తిప్పికొట్టాలని అన్నారు. దళితులు గిరిజనులు బలహీనవర్గాలు మహిళల పై దాడులు దౌర్జన్యాలు అత్యాచారాలు



జరుగున్న ప్రధాన మంత్రి మోడీ కానీ మంత్రులు కానీ పట్టించుకోనే పరిస్థితి లేదు అన్నారు..ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ని ఓడిస్తేనే రాజ్యాంగ రక్షణ ఉంటుంది అన్నారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పి. అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్ సహాయ కార్యదర్శులు ప్రవీణ్ దాస్ నాయకులు దత్తు నరేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...


## మాల మాదిగల మధ్య చిచ్చు పెట్టిన కడియం శ్రీహరి కి కాంగ్రెస్ టికెట్ ఇవ్వొద్దు

**వరంగల్ లో 25 సంవత్సరాలనుండి మాదిగలకు పార్లమెంట్ టికెట్ ఇస్తే మంద కృష్ణ మాదిగకు మాలల కు ఇవ్వాలన్న సోయిలేదా**



**రాష్ట్ర ప్రచార కార్యదర్శి గా నరమళ్ళ పురుషోత్తం జిల్లా ఉపాధ్యక్షులు గా రెడ్డి రమేష్ నియామకం**

**మాలమహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు డా పసుల రాంమూర్తి**



హైదరాబాద్,వాస్తవ తెలంగాణ న్యూస్: మాలమహానాడు ఆఫ్ ఇండియా ముఖ్య నాయకుల సమావేశం మంచిర్యాల జిల్లా కేంద్రంలో సంఘం కార్యాలయం లో రాష్ట్ర అధ్యక్షులు జూపక సుధీర్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశం నకు ముఖ్య అతిది గా జాతీయ అధ్యక్షులు డా పసుల రాంమూర్తి హాజరు అయి ప్రాసంగిచ్చారు మాల మాదిగల మధ్య చిచ్చు పెట్టు చున్న కడియం శ్రీహరి కూతురు కావ్య కు వరంగల్ పార్లమెంట్ టికెట్ ఇవ్వొద్దు అని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కు కోరారు వరంగల్ జిల్లా లో గత 25 సంవత్సరాలనుండి మాల మాదిగలను విడ గొట్టి కుటిల రాజకీయం చేసాడన్నారు కడియం శ్రీహరి అధికారం కోసం ఎలాంటి గడ్డి తినడానికి వెనుకడడు అన్నారు నిన్నటి దాక బి ఆర్ ఎస్ లో ఉండి అధికారం పోగానే కాంగ్రెస్ లో జంపు కావడం ఆయన నైజం అన్నారు మాలమహానాడు ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రచార కార్యదర్శి గా నరమళ్ళ పురుషోత్తం మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు గా రెడ్డి రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రాలు అందచేశారు ఈ కార్యక్రమం లో జాతీయ కార్యదర్శి కాసార్ల యాదగిరి రాష్ట్ర కార్యదర్శి లు గద్దల తిరుపతి మధు జిల్లా కోశాధికారి కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు

## సిఎస్ఐ చర్చిలో శుభ శుక్రవారం ఆరాధన.

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని సిఎస్ఐ చర్చిలో గుడ్ ఫ్రైడే శుభ శుక్రవారం ఆరాధన ఉదయం 11 గంటల ప్రాంతంలో ప్రారంభమైంది. ఈ ఆరాధనలో లోక రక్షకుడైన యేసు వారి యొక్క అంతిమ ఘడియలలో సిలువలో పలికిన ఏడు మాటలను పాస్టర్ పి. వసంత్ కుమార్ జ్ఞాపకం చేసినారు. ఏసుక్రీస్తు ప్రభువుల వారు సిలువ మీద మన పాపముల కొరకు బలి అయ్యాడని ఈయన ద్వారా తప్ప ఎవడును పరలోక రాజ్యమును ప్రవేశించడని సిలువలో పలికిన ఏడు ప్రశస్తమైన వాక్యాలను తెలియపరుస్తూ ప్రియా ఏసుక్రీస్తు ప్రభువుల వారు మనుషులకు దేవునికి వారధిగా ఉండి సమస్త మానవాళి పాపాలకు తన రక్త ప్రోక్షణ ద్వార విముక్తి కలిగించాడని కొనియాడారు. ఈ ఆరాధనలో కమిటీ సభ్యులు బెన్నీ, దేవయ్య, సర్గల



స్వామి, ప్రవీణ్ సంతోష్, జానీ, ప్రవీణ్, అమ్మ వీణ కుమారి, కిర-ణమై, విశ్వాసమ్మ ఎలిశమ్మ, రేచల్, రిబ్కా, చిన్నారులు, పలువురు విశ్వాసులు, పాల్గొన్నారు.

# పంచముఖి హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠోత్సవం

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా సదాశివపేట కృష్ణ నగర్ లో శ్రీ శ్రీ మాధవనంద సరస్వతి స్వామి వారి ఆశీర్వాదాలతో, ప్రత్యక్ష పర్యవేక్షణలో, శ్రీ బర్ది పూర్ అప్పగారు, మరియు శ్రీ ధనసిరి శివచార్య, శ్రీ తంగడపల్లి అప్పగారు, శ్రీ రాచన్న స్వామి రంజోల్ గారాల పర్యవేక్షణలో 30 వ తేదీ శనివారం ఉదయం 10.35 నిముషాలకు జరగనున్న శ్రీ పంచముఖి హనుమాన్ విగ్రహ శివలింగ, గణపతి, నందీశ్వర, నాగదేవత, నవగ్రహ, ధ్వజస్తంబ ప్రాణ ప్రతిష్ట కు, 12 గంటలకు జరిగే పూర్ణ అహుతి కార్యక్రమానికి మిమ్మల్ని సాదరంగా, వినయ పూర్వక ఆహ్వానం పలుకుతున్నాం.. మూడు రోజులుగా జరుగనున్న కార్యక్రమాలకు ఈ ఆహ్వానాన్ని అందుకుని మీ రు పాల్గొని ఆ భగవంతుని కృపాకటక్షలు



పొందగలరని కోరుతున్నాం.. తప్పక రాగలరు. ఆహ్వానించువారు వేణుమాధవ్ నెమలికొండ, కమిటీ సభ్యులు భక్తులు తదితరులు తెలిపారు.

# కనుల పండుగగా గుడ్ ఫ్రైడే సందర్భంగా వివిధ చర్చలలో ఆరాధనలు.




సంగారెడ్డి వాసవి తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి పట్టణంలోని వివిధ చర్చలలో గుడ్ ఫ్రైడే శుభ సందర్భంగా శుక్రవారం ఆరాధనలు ఘనంగా నిర్వహించారు. లోక రక్షకుడైన యేసు వారి యొక్క అంతిమగడియలలో సిలువలో పలికిన ఏడు మాటలను జ్ఞాపకం చేసినారు ఏసుక్రీస్తు ప్రభువుల వారు సిలువల మీద మన పాపముల కొరకు బలి అయ్యాడని ఆయన ద్వారా తప్ప ఎవడును పరలోక రాజ్యమును ప్రవేశించడని సిలువలలో పలికిన ఏడు ప్రశాంతమైన వాక్యాలను తెలియజేశారు. అంటే క్రైస్తవ మతం అనగానే యేసుక్రీస్తు జ్ఞాపకాన్ని పరితపిస్తారు. పట్టణ ప్రజలందరూ చర్చిలలో పాటలతో ఏసుక్రీస్తు ఆరాధన లోక రక్షకుడైన యేసును స్మరిస్తూ గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలుపుకున్నారు పెద్దవారి నుంచి చిన్న పిల్లల వరకు ఈ యొక్క ఆరాధనలో పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా అధ్యక్షులు జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అధ్యక్షతన మనీ మైక్రో డొనేషన్ క్యాంపెయిన్ లాంచింగ్

రామచంద్రాపురం, వాస్తవ తెలంగాణ న్యూస్ :బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి పిలుపుమేరకు సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి నియోజకవర్గం లొ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అధ్యక్షతన హౌ మనీ మైక్రో డొనేషన్ క్యాంపెయిన్ “ లాంచింగ్ చేయడం జరిగింది ఈకార్యక్రమానికి జిల్లా నాయకులు జిల్లా అధ్యక్షులు గోదావరి అంజి రెడ్డి విచ్చేసినారు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శిలు రాజశేఖరరెడ్డి. మాణిక్ రావు. ఉపాధ్యక్షులు పులిమామిడి రాజు. మూతిరెడ్డి. మరియు సంగారెడ్డి కౌన్సిలర్స్ మందుల నాగరాజ్. కసని వాసు. జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి మీనా గౌడ్. సత్యమ్మ. రాష్ట్ర జిల్లా మండల మున్సిపల్ అధ్యక్షులు శక్తి కేంద్రం



ఇన్చార్జులు ఆ పై స్థాయి నాయకులు అందరూ కూడా పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది అని తెలిపారు.



## స్పందించిన అధికారులు 5వ వార్డు లో విదిలైట్లు ఏర్పాటు

తూప్రాన్ వాస్తవతెలంగాణా న్యూస్ ప్రతినిధి నవీన్ : అంధకారంలో 5వ వార్డు అనే శీర్షికకు, స్పందించిన మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని 5వ వార్డు ఆర్డీవో కార్యాలయం రోడ్డులో వీధిలైట్లను మున్సిపల్ సిబ్బంది ఏర్పాటు చేశారు , ఈ దారి గుండా డబల్ బెడ్ రూమ్లకు వెళ్ళే ప్రయాణికులు మహిళలు కాలనీవాసులు వర్షం వ్యక్తం చేశారు ,

# వైభవంగా వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు



గుమ్మడిదల, వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లాలోని ప్రసిద్ధ శైవ క్షేత్రమైన బొంతపల్లి భద్రకాళి వీరభద్ర స్వామి నవాహ్నిక బ్రహ్మోత్సవాలను ఈనెల 30వ తేదీ వచ్చే నెల 7వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి శశిధర్ గుప్త ఒక ప్రకటనలో తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో



భాగంగా శుక్రవారం రోజు స్వామివారికి అమ్మవారికి కనకాంబరాలతో మరియు లక్ష పుష్పార్చన కార్యక్రమం భక్తుల ద్వారా చేయడం జరిగిం కాగ 3 తేదీన అగ్ని గుండాలు, 4 న స్వామి వారి కళ్యాణం, 5 న రథోత్సవం కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు

# ఒంగోలు టిడిపి ఎంపి అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులు రెడ్డి



అమరావతి (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ): ఒంగోలు ఎంపి అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులు రెడ్డి పేరును తెలుగుదేశం పార్టీ ఖరారు చేసింది. ఇవాళ పెండింగ్ లో ఉన్న నాలుగు ఎంపి, తొమ్మిది ఎమ్మెల్యే స్థానాలకు అభ్యర్థులను తెలుగుదేశం పార్టీ ప్రకటించింది. ఒంగోలు ఎంపి అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులు రెడ్డిని ఖరారు చేసింది. వైసీపి ఎంపిగా కొనసాగుతున్న మాగుంట శ్రీనివాసులు రెడ్డికి మరో సారి ఎంపిగా అవకాశం ఇచ్చేందుకు ఆ పార్టీ విముఖత వ్యక్తం చేసింది. మాగుంటకు సమాచారం లేకుండానే ఒంగోలు పార్లమెంటు ఇంఛార్జ్ గా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఆ పార్టీ నియమించింది. దీంతో మనస్థాపానికి గురైన మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఇటీవల కుమారుడు రాఘవ రెడ్డితో కలిసి చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సారి ఒంగోలు ఎంపిగా తన కుమారుడు మాగుంట రాఘవ రెడ్డికి అవకాశం కల్పించాలని చంద్రబాబును కోరారు. అయితే వివిధ సమీకరణలను దృష్ఠిలో ఉంచుకుని మీరే పోటీ చేయాలంటూ మాగుంట శ్రీనివాసులు రెడ్డికి చంద్రబాబు సూచించారు. ఇవాళ ఒంగోలు పార్లమెంటు స్థానానికి మాగుంట పేరును పార్టీ ప్రకటించింది.

# టిడిపిలో చేరిన సర్పంచులు ఎంపీటీసీ సభ్యులువైసీపీ నేతలు



ఏఎస్ పేట (వాస్తవ తెలంగాణ ప్రతినిధి హరికృష్ణ) ఆత్మకూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ల సమక్షంలో ఏఎస్పేట మండలంలోని వివిధ పంచాయతీల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు వైసిపి నేతలు టిడిపి తీర్థాన్ని పుచ్చుకున్నారు ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఏఎస్పేట కు ఆనం విపిఆర్ లు వచ్చారు ఈ సందర్భంగా రాజవోలు సొసైటీ మాజీ అధ్యక్షులు కాటంరెడ్డి నరసింహారెడ్డి ఆయన సతీమణి చిరమణ ఎంపీటీసీ సభ్యురాలు కాటంరెడ్డి శైలజా రెడ్డిలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు అలాగే మండలంలోని రాజవోలు సర్పంచ్ గొల్లప్రోలు నరసయ్య అక్బరాబాదుమాజీ సర్పంచ్ లు కృష్ణారెడ్డి అంకులయ్య వైసిపి నేతలు రహమతుల్లా వేల్పుల గుంట సర్పంచ్ జనార్దన్ చిరమణ సర్పంచ్ వెంకటేశ్వర్లు అనుమసముద్రం ఎంపీటీసీ సభ్యురాలు చిన్నమ్మ పందిపాడు మాజీ సర్పంచ్ అల్లంపాటి సుబ్బారెడ్డిపెద్ద బిపురం గుడిపాడువివిధ గ్రామాలకు చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో టిడిపిలో చేరారు ఈ సందర్భంగా ఆనం రామనారాయణ రెడ్డి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలు టిడిపి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు

# నాగారంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ :మేడ్చల్ జిల్లా నాగారం:పేదల సంక్షేమం కోసమే పుట్టినా తెలుగుదేశం పార్టీ 42 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్న నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 1982 మార్చి 29 పురుడు పోసుకుని నాటి నుండి నేటి వరకు నిత్యం పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన ఏకైక పార్టీ త్నెగుదేశం!!! అంటరాని తనం నిర్మూలన, రెండు రూపాయలకే కిలో బియ్యం, పటేల్ పట్వారీ వ్యవస్థను నిర్మూలించడం, చేనేత కార్మికుల కోసం చేనేత వస్త్రాలు ధరించి తనే రోల్ మోడల్ గా నిలిచిన ఏకైక నాయకుడు, కోట్లాది మంది మహిళల కోసం మద్య నిషేధం అమలు చేయడం, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు రాజకీయ ఓనమాలు నేర్పిన అపర చాణక్యుడు సమైక్య రాష్ట్రం అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడి పని చేసిన రాజకీయ దురంధరుడు,పార్టీ స్థాపించి ముందుకు నడిపిన వారి అడుగు జాడలలో నారా చంద్రబాబు నాయుడు కూడా అదే స్థాయిలో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ఉమ్మడ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రపంచ దేశాలు కు పరిచయం చేసి అమెరికా అధ్యక్షుని సైతం ఆంధ్రప్రదేశ్ కి తీసుకొచ్చిహైదరాబాద్ ని ప్రపంచ పటంలో చూపిన ముందు చూపు కలిగిన విజనరీ లీడర్ అడుగు జాడల్లో నడవాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని తెలుగు దేశం పార్టీని అధికారంలోకి తేవాలని పేదలకు సేవ చేయాలని కాలికి బలపం కట్టుకుని తిరుగుతున్న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా చూడాలని కార్యకర్తలు అభిమానులు అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని కోరుకొంటూ తెలంగాణా తెలుగు దేశం పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి డిస్టిక్ లో కీసర మండల్ నాగారం మున్సిపాలిటీలో కొండ జంగారెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు నందమూరి తారక రావు విగ్రహానికి



పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది .ఈ కార్యక్రమానికి నాగారం మున్సిపాలిటీ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి, నాగారం మున్సిపల్ వైస్ చైర్మన్ బండారు మల్లేష్ యాదవ్, నాగారం మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమా శంకర్ గౌడ్, బిజెపి జనరల్ సెక్రెటరీ నాగారం రవీందర్ రెడ్డి, శివాజీ , రంగారావు, కోటేశ్వరరావు, ఆంజనేయులు ,శంకర్ గౌడ్ , ధను రాజు ,బ్రహ్మం కే వెంక రెడ్డి , పెద్దలు రఘు ప్రసాద్, తదితరులు కార్యకర్తలు మరియు తెలుగుదేశం కుటుంబ సభ్యులు అందరూ పాల్గొనడం జరిగిందీ.

# బిజెపి ఓటమిని లక్ష్యంగా పని చేద్దాం




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : లోకసభ ఎన్నికలలో బిజెపి ఓటమి లక్ష్యంగా పనిచేద్దామని సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజ్ అన్నారు. సంగారెడ్డి లోని సుందరయ్య భవన్లో ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను ప్రభుత్వం అవలంబిస్తుందని ఆరోపించారు. కార్మికులకు వేతన ఒప్పందాలు కూడా వారి ఇష్టం సారంగా చేస్తున్నారు. కార్మికులకు క్యాంటీన్లు మరియు సేఫ్టీ సూదులు ఏమాత్రాన చూసుకోవడం లేదు. కార్మికులకు ఉదయం పూట తిన్నటువంటి ఉప్మాలు ఊతప్పలు గట్టి బారిన పిండి వంటలు చేసి పెట్టడంతో అవి తినలేక కార్మికులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ప్రజాస్వామ్య లౌకిక తత్వం స్వేచ్ఛ సౌభ్రాతృత్వం లేకుండా చేస్తుందన్నారు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ రిజర్వేషన్ రద్దుకు పెద్ద ఎత్తున కుట్రలకు పాల్పడుతుందని ఇది సామాజిక న్యాయ గుడ్డలు పెట్టు లాంటిదని అన్నారు. బలహీన వర్గాలు పై దాడులు దౌర్జన్యాలు అత్యాచారాలు జరుగుతున్న ప్రధానమంత్రి మోడీ కానీ మంత్రులు కానీ పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడిస్తేనే రాజ్యాంగ పరిరక్షణ ఉంటుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు నర్సింలు, యాదగిరి, రాజయ్య పాల్గొన్నారు.

# టిడిపిలో చేరిన సర్పంచులు ఎంపీటీసీ సభ్యులువైసీపీ నేతలు

ఏఎస్ పేట (వాస్తవ తెలంగాణ ప్రతినిధి హరికృష్ణ) ఆత్మకూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ల సమక్షంలో ఏఎస్పేట మండలంలోని వివిధ పంచాయతీల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు వైసిపి నేతలు టిడిపి తీర్థాన్ని పుచ్చుకున్నారు ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఏఎస్పేట కు ఆనం విపిఆర్ లు వచ్చారు ఈ సందర్భంగా రాజవోలు సొసైటీ మాజీ అధ్యక్షులు కాటంరెడ్డి నరసింహారెడ్డి ఆయన సతీమణి చిరమణ ఎంపీటీసీ సభ్యురాలు కాటంరెడ్డి శైలజా రెడ్డిలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు అలాగే మండలంలోని రాజవోలు సర్పంచ్ గొల్లప్రోలు నరసయ్య అక్బరాబాదుమాజీ సర్పంచ్ లు కృష్ణారెడ్డి అంకులయ్య వైసిపి నేతలు రహమతుల్లా వేల్పుల గుంట సర్పంచ్ జనార్దన్ చిరమణ సర్పంచ్ వెంకటేశ్వర్లు అనుమసముద్రం ఎంపీటీసీ సభ్యురాలు చిన్నమ్మ పందిపాడు మాజీ సర్పంచ్ అల్లంపాటి సుబ్బారెడ్డిపెద్ద బిపురం గుడిపాడువివిధ గ్రామాలకు చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో టిడిపిలో చేరారు ఈ సందర్భంగా ఆనం రామనారాయణ రెడ్డి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలు



టిడిపి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు

# ఏఎస్ పేటను పర్యాటక కేంద్రంగా చేస్తాం



**టిడిపి ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు**
**వీ పి ఆర్ - ఆనం**

ఏఎస్పేట (వాస్తవ తెలంగాణ ప్రతినిధి హరికృష్ణ) దేశంలోనే ఎంతో పేరు ప్రఖ్యాతిగాంచిన ఏఎస్ పేట లోని శ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ దర్గా ఉండడం ఎంతో గర్వకారణమని దర్గాకు నలుమూలల నుండి యాత్రికులు భక్తులు అధికంగా వస్తుంటారనిఏఎస్ పేటను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు అన్ని విధాల కృషి చేస్తామని టిడిపినెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆత్మకూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డిలు పేర్కొన్నారు గురువారం మండల కేంద్రమైన ఏఎస్ పేట లో ఎన్నికల ప్రచారంలో భాగంగాప్రజా గళం సభను నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ మంత్రి ఆత్మకూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ తాను ఆత్మకూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అన్ని విధాల అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వంలో ఉన్న ఎమ్మెల్యే ఏఎస్ పేటలో విధ్వంసం పాలన చేశారని ఎద్దేవా చేశారు ఏఎస్ పేటలో ఆక్రమణల తొలగింపు నూతనంగా డ్రైనేజ్ కాలువల నిర్మాణం పనులు చేపట్టేందుకు 8 నెలలు అయినా పనులు ముందుకు సాగలేదని పేర్కొన్నారు దాంతో ప్రజలు దుకాణదారులు తీవ్రంగా నష్ట పోయారని తెలిపారు తన హయాంలో ఏఎస్పేట మండలానికి ఐటిఐ కళాశాల మోడల్ పాఠశాల కేజీబీవీ రోడ్లు బేరా పేరు వాగు బ్రిడ్జి పనులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు అలాగే సోమశిల జలాలను మండలంలోని అన్ని గ్రామాలకు కాలువ నిర్మాణ పనులు చేపట్టి రైతులకుసాగునీరు అందించడం జరిగిందని తెలిపారు గత పది సంవత్సరాలుగా ఒకే కుటుంబం ఆత్మకూరు నియోజకవర్గం లో ఎమ్మెల్యేగా ఉన్నారని అయితే అభివృద్ధి మాత్రం శూన్యమని పేర్కొన్నారు ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే టిడిపి తరపున పోటీ చేస్తున్న తనను ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు టిడిపి నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు ఆత్మకూరు టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి రాజకీయాల్లో ఎంతో అనుభవం కలిగిన వ్యక్తి అని తెలిపారు తనను ఆనం రామనారాయణ రెడ్డి లను సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు టిడిపి సీనియర్ నాయకులు నంది వివేకానంద రెడ్డి సొసైటీ మాజీ చైర్మన్ కాటంరెడ్డి నరసింహారెడ్డి కాటంరెడ్డి రవీంద్రారెడ్డి మండల టిడిపినాయకులు పులిమి సుధాకర్ రెడ్డి అల్లంపాటి మాధవరెడ్డి అల్లంపాటి కృష్ణారెడ్డి డాక్టర్ షేక్ ఖాజామీయా వాకిచర్ల బాబు షేక్ ఖాదర్ బాషా యస్ దాని దేవరాల హజరత్ అయ్యా నీలం గోవిందయ్య మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన టిడిపినాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు ఆత్మకూరు నియోజకవర్గంలోని పలువురునాయకులు పాల్గొన్నారు



# బండగానిపల్లి లో నిత్య అన్నదానం

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి మండల పరిధిలోని బండగానపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ అన్నపూర్ణేశ్వరి ఆలయంలోనిత్య అన్నదానం ప్రారంభమైంది. ఈ ప్రాంతంలో అన్నపూర్ణేశ్వరి ఆలయం లేకపోవడంతో గ్రామస్తులు చొరవ చూపి దాతల సహాయంతో అన్నపూర్ణేశ్వరి మాత ఆలయం నిర్మాణం చేపట్టారు. తాత్కాలికంగా అన్నపూర్ణేశ్వరి మాతను ప్రతిష్టించి నిరత అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మండల కేంద్రానికి చేరుకోవాలంటే రోడ్డు మార్గం లేని ఈ గ్రామాలకు అన్నదాన కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని%అ% పరిసర గ్రామాల ప్రజలు అంటున్నారు. జిల్లాలో అన్నపూర్ణేశ్వరి మాత ఆలయం ఇదే కావడం విశేషం.

# ఏఎస్ పేటను పర్యాటక కేంద్రంగా చేస్తాం

టిడిపి ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు
వీ పి ఆర్ - ఆనం



ఏఎస్పేట (వాస్తవ తెలంగాణ ప్రతినిధి హరికృష్ణ) దేశంలోనే ఎంతో పేరు ప్రఖ్యాతిగాంచిన ఏఎస్ పేట లోని శ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ దర్గా ఉండడం ఎంతో గర్వకారణమని దర్గాకు నలుమూలల నుండి యాత్రికులు భక్తులు అధికంగా వస్తుంటారనిఏఎస్ పేటను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు అన్ని విధాల కృషి చేస్తామని టిడిపినెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆత్మకూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డిలు పేర్కొన్నారు గురువారం మండల కేంద్రమైన ఏఎస్ పేట లో ఎన్నికల ప్రచారంలో భాగంగాప్రజా గళం సభను నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ మంత్రి ఆత్మకూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ తాను ఆత్మకూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అన్ని విధాల అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వంలో ఉన్న ఎమ్మెల్యే ఏఎస్ పేటలో విధ్వంసం పాలన చేశారని ఎద్దేవా చేశారు ఏఎస్ పేటలో ఆక్రమణల తొలగింపు నూతనంగా డ్రైనేజ్ కాలువల నిర్మాణం పనులు చేపట్టేందుకు 8 నెలలు అయినా పనులు ముందుకు సాగలేదని పేర్కొన్నారు దాంతో ప్రజలు దుకాణదారులు తీవ్రంగా నష్ట పోయారని తెలిపారు తన హయాంలో ఏఎస్పేట మండలానికి ఐటిఐ కళాశాల మోడల్ పాఠశాల కేజీబీవీ రోడ్లు బేరా పేరు వాగు బ్రిడ్జి పనులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు అలాగే సోమశిల జలాలను మండలంలోని అన్ని గ్రామాలకు కాలువ నిర్మాణ పనులు చేపట్టి రైతులకుసాగునీరు అందించడం జరిగిందని తెలిపారు గత పది సంవత్సరాలుగా ఒకే కుటుంబం ఆత్మకూరు నియోజకవర్గం లో ఎమ్మెల్యేగా ఉన్నారని అయితే అభివృద్ధి మాత్రం శూన్యమని పేర్కొన్నారు ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే టిడిపి తరఫున పోటీ చేస్తున్న తనను ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు టిడిపి నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు ఆత్మకూరు టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి రాజకీయాల్లో ఎంతో అనుభవం కలిగిన వ్యక్తి అని తెలిపారు తనను ఆనం రామనారాయణ రెడ్డి లను సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు టిడిపి సీనియర్ నాయకులు నంది వివేకానంద రెడ్డి సొసైటీ మాజీ చైర్మన్ కాటంరెడ్డి నరసింహారెడ్డి కాటంరెడ్డి రవీంద్రారెడ్డి మండల టిడిపినాయకులు పులిమి సుధాకర్ రెడ్డి అల్లంపాటి మాధవరెడ్డి అల్లంపాటి కృష్ణారెడ్డి డాక్టర్ షేక్ ఖాజామీయా వాకిచర్ల బాబు షేక్ ఖాదర్ బాషా యస్ దాని దేవరాల హజరత్ అయ్యా నీలం గోవిందయ్య మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన టిడిపినాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు ఆత్మకూరు నియోజకవర్గంలోని పలువురునాయకులు పాల్గొన్నారు

# ప్రభాకరన్న వెంటే మా రాజకీయ పయనం

**తేల్చి చెబుతున్న రూరల్ ప్రజలు.**

నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ): అక్రమం ఎప్పటికీ సక్రమం కాదు అనే విధంగా నేడు రూరల్ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కార్యకలాపాలు అలానే ఉన్నాయి. ఒక జెండా మీద నమ్మకం, ఒక వ్యక్తి పైన అభిమానం, ఒక పార్టీ పైన విశ్వాసం సంపూర్ణంగా ఉన్నప్పుడే మనం ఏం చేసినా చెల్లుబాటు అవుతుంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అంటే నమ్మకం, జగనన్న అంటే అభిమానం, రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాలన్న అంటే విశ్వాసం ఇది నేడు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఉన్న వాస్తవిక పరిస్థితి. అయితే ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఓటమి తప్పదని భావిస్తున్న నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పడరాని పాట్లు పడుతున్నాడు. ఈ నేపథ్యంలో టిడిపి జెండా పట్టుకునేందుకు స్వచ్ఛందంగా ఎవరు ముందుకు రాకపోవడంతో కొందరిని స్నేహం పేరుతో, మరికొందరిని ఆ కమ్యూనిటీ పరంగా సమస్యల పేరుతో, ఇంకొందరికి ప్రలోభాలు చూపించి బలవంతంగా తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలో చేర్చుకుంటున్నారు... అయితే ఇష్టం, నమ్మకం, అభిమానం అన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్ల నిండుగా ఉన్న వ్యక్తులు వెంటనే తెలుగుదేశం పార్టీ నాయకులు చేపట్టిన చర్యలను ఛీ కొట్టి రోజుల వ్యవధిలోనే తిరిగి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో స్వచ్ఛందంగా చేరుతున్నారు. వారం రోజుల క్రితం మాజీ కౌన్సిలర్ పసుపులేటి శ్రీనివాసులు, ఆ తర్వాత 34 డివిజన్ కు చెందిన నజీర్, శుక్రవారం 18వ డివిజన్ సర్వేపల్లి కాలువ కట్ట ప్రాంతానికి చెందిన మాచర్ల రమణయ్య తదితరులు యూటర్న్ తీసుకొని నెల్లూరు రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్ల సంపూర్ణ విశ్వాసం ప్రకటించి స్వచ్ఛందంగా కండువా కప్పుకుంటున్నారు. చిన్నచిన్న పొ-రపాట్లుతో పార్టీకి దూరమై నరకయాతన అనుభవించామని తప్పు తెలుసుకొని తిరిగి తమ సొంత గూడు వైఎస్ఆర్ సీపీలో తమ అభిమాన నాయకులు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆధాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరడం సంతోషంగా ఉందని యూటర్న్



తీసుకున్న మాచర్ల రమణయ్య పేర్కొన్నారు. రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి కార్యాలయంలో వైయస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో మాచర్ల రమణయ్య ఆధ్వర్యంలో 300 మంది సర్వేపల్లి కాలువ కట్ట ప్రాంతానికి చెందినవారు తిరిగి వైఎస్ఆర్సిపిలో చేరారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా మాచర్ల రమణయ్య ఆధ్వర్యంలో వైఎస్ఆర్సీపీలో చేరిన వారిని ఉద్దేశించి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న అనేక సంక్షేమ., అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షిత-ులై స్వచ్ఛందంగా వైఎస్ఆర్సిపిలో చేరిన ప్రతి ఒక్కరిని పేరుపేరునా మనస్ఫూర్తిగా వారిని ఆప్యాయంగా పార్టీలోకి సాధరంగా ఆహ్వానిస్తున్నానని, భవిష్యత్తులో వారికి ఎటువంటి కష్టం వచ్చినా అండగా ఉంటానని, సర్వేపల్లి కాలువ కట్ట ప్రాంతంలో ప్రతి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, రాష్ట్ర సేవ దళ్ అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు మంగలపూడి శ్రీకాంత్ రెడ్డి, జనార్దన్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, పార్టీలో చేరిన సర్వేపల్లి కాలువ కట్ట ప్రాంతవాసులు ఉన్నారు.

# రెండేళ్లలోనే విమానాశ్రయం పూర్తి చేస్తాం



**కావలి ప్రజాగళంలో చంద్రబాబు:**

కావలి (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ): ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అస్తవ్యస్థ పాలనతో కుదేలైన రాష్ట్రం తిరిగి అభివృద్ధి బాటలో పయనించాలంటే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం రావాలని, ప్రజలంతా ఆలోచించి త్వరలో జరిగే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిని గెలిపించాలని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. నెల్లూరుజిల్లా కావలి పట్టణంలో ఆయన శుక్రవారం సాయంత్రం ప్రజాగళం ప్రచార సభను నిర్వహించారు. స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ వద్ద జరిగిన ఈ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి, నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ప్రజలకు పరిచయం చేసి ఇద్దర్నీ గెలిపించాలని కోరారు. అనంతరం చంద్రబాబు ప్రసంగించారు. రాష్ట్రంలో అరాచకపాలన సాగుతుందని విమర్శించారు. ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిని గెలిపించాలని పిలుపునిచ్చారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కావలి కాలకేయునిగా మారి భూములు కబ్జా చేస్తున్నాడని, పట్టాల పంపిణీలో 100 కోట్లు అవినీతి పాల్పడ్డారని ఆరోపించారు. ఎక్కడ పడితే అక్కడ గ్రావెల్ తవ్వకాలు చేస్తున్నారన్నారు. ఆయనకు సరైన మొగుడు కావ్య కృష్ణారెడ్డి అని ఆయనతో పాటూ ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలుపు లాంఛనమేనని ప్రకటించారు. వైసీపి ప్రభుత్వం వచ్చిన తర్వాత కావలిలో ఒక్క అభివృద్ధి పనీ జరగలేదని, టిడిపి ప్రభుత్వం రాగానే పెండింగ్ లోని అన్నీ అభివృద్ధి పనులు పూర్తి చేస్తామన్నారు. అలాగే దగదర్తి ఎయిర్ పోర్టు పనులు రెండేళ్లలో పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు

# ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల లబ్ధి : ఆదాల హిమబిందు.

**36వ డివిజన్లో ఆదాల తనయ హిమబిందు ఎన్నికల ప్రచారం...**

నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):గడచిన ఐదు



సంవత్సరాల వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని స్థానిక ప్రజలు చెప్పడం సంతోషకరంగా ఉందని నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డి గెలుపుకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఆదాల హిమ బిందు చెప్పారు. పాతికేళ్ల రాజకీయ జీవితంలో తన తండ్రి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి తన కుటుంబాన్ని కూడా పక్కనపెట్టి ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేశారని, ప్రజల్లో ఆయనకున్న అభిమానం, గౌరవం చూస్తుంటేనే అర్థమవుతుందని ఆదాల హిమబిందు వ్యాఖ్యానించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా ఆయన కుమార్తె ఆదాల హిమబిందు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార పర్వంలో దూసుకుపోతున్నారు. తనదైన శైలిలో చక్కటి చిరునవ్వు చిందిస్తూ స్థానిక ప్రజలతో మమేకమవుతూ ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని చేపడుతున్నారు. ప్రజాసేవకే జీవితాన్ని అంకితం చేసిన తన తండ్రి నెల్లూరు రూరల్ నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డిని ప్రతి ఒక్కరూ మనస్ఫూర్తిగా ఆదరించాలని ఆమె ప్రజలను కోరారు. తన తండ్రి చివర ఎన్నికల సందర్భంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోవాలన్న ఆయన ఆకాంక్షకు నియోజకవర్గ ప్రజలు సంపూర్ణ మద్దత్తు ఇవ్వాలని ఆదాల హిమబిందు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆమె రూరల్ నియోజకవర్గంలోని 36వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ పిండి శాంతిశ్రీ, డివిజన్ ఇంచార్జ్ పిండి సురేష్ ల ఆధ్వర్యంలో రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ నిర్వహించిన ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 36వ డివిజన్లో ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన ఆదాల హిమబిందు స్థానిక ప్రజలతో మమేకమవుతు రానున్న ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డిని, నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డి గారిని ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఏపీ స్టేట్ ఎమ్మెల్సీ ఎంఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్ జి జి హెచ్ ఎస్ కోఆర్డినేటర్ కాకుటూరు లక్ష్మీ సునంద, క్లస్టర్ 1 అధ్యక్షులు ముడియాల రామిరెడ్డి, జే సి ఎస్ నాయకులు దారా వంశీ, పఠాన్ అస్లాం ఖాన్, కొండేటి శివారెడ్డి, వై శ్రీనివాసులు రెడ్డి, బాబ్జి యాదవ్ డివిజన్ వైఎస్ఆర్సిపి నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో

# ఉదయగిరిలో టిడిపి 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి: మండల కేంద్రమైన ఉదయగిరి పట్టణంలోని టిడిపి కార్యాలయంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బయన్న యాదవ్ ఆధ్వర్యంలో 42వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు తెలుగుదేశం క్రమశిక్షణ మారుపేరుగా ప్రజా మనలను పొందుతుందని అన్నారు 20 24 ఎన్నికల్లో విజయం సాధించి అధికారం చేపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చైర్మన్ చంచల బాబు యాదవ్ చేజర్ల సుబ్బారెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



# సి ఎ ఏ కు వ్యతిరేకంగా కరపత్రాలు పంపిణీ

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరి లోని మసీదు సెంటర్లో సిపిఎం నాయకులు కాకు వెంకటయ్య ఆధ్వర్యంలో సి ఏ ఏకు వ్యతిరేకంగా కరపత్రాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా కాకు వెంకటయ్య మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం పౌరసత్వ సవరణ చట్టం అమలు కోసం నిబంధనలు మార్చడం దారుణం అన్నారు ఈ చట్టం రాజ్యాంగ విరుద్ధమని చెపా-ఎరు దేశ సమైక్యతకు ప్రమాదకరమైన చట్టాన్ని కేంద్రం వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఫర్ దిన్ భాష వెంకటేశ్వర్లు రమణయ్య సిపిఎం కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు



# నందవరం ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మేకపాటి.

ఓటు అడిగే హక్కు వైఎస్సార్సీపీకే ఉంది.అభివృద్ధి, సంక్షేమానికి జగనన్న పెద్దపీట నందవరం అభివృద్ధికి రూ.11.2 కోట్లు.

మర్రిపాడు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):గత ఐదు సంవత్సరాలుగా సంక్షేమ పాలన అందించి ప్రజల హృదయాల్లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సుస్థిర స్థానం సంపాదించుకున్నారని, మళ్లీ జగన్ పాలనకే ప్రజలు మొగ్గుచూపిస్తున్నారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మర్రిపాడు మండలం నందవరంలో ఎమ్మెల్యే మేకపాటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటికి ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రజలను రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీకి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం రెండు ప్రభుత్వాలు పాలన సాగించాయని, గతంలో టీడీపీ ప్రభుత్వం, ప్రస-్తుతం వైఎస్సార్సీపీ ప్రభుత్వాలు అందించిన పాలనలో వ్యత్యాసాన్ని గమనించే ప్రజలు ఓటు వేయాలన్నారు. ప్రతిపక్ష ప్రభుత్వ హయాంలో దుస్థితిలో ఉన్న ప్రభుత్వ విద్యను ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డిని వచ్చాక విద్య వ్యవస్థలో అనేక సంస్కరణలను చేపట్టారని, దీంతో కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా మన ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన సాగిందని అన్నారు. వైద్యంలో అనేక మా-ర్పులు తీసుకొచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి ఇంటి వద్దకే వైద్యసేవలు అందించేలా ఏర్పాట్లు చేశారన్నారు. ఆరోగ్య శ్రీ పరిధిని రూ.5 నుంచి రూ.25లక్షలకు పెంచారని, విలేజ్ హెల్త్ క్లీనిక్ ల ఏర్పాటుతో గ్రామీణ ప్రాంతాల్లో వైద్యసేవలు పూర్తిగా అందుబాటులోకి వచ్చాయన్నారు. నందవరంలో సంక్షేమాభివృద్ధి కోసం రూ.11.2 కోట్లు నిధులు అందచేయడం జరిగిందని, గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.40 లక్షలు అందచేశామని అన్నారు. గతంలో పర్యటించిన సమయంలో ఇంటి స్థలాలు ఊరికి దూరంగా ఉన్నాయని ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చారని, రానున్న రోజుల్లో ఆ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామంలో మిగిలిన ఉన్న సైడ్ డ్రైన్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, సిమెంటు రోడ్లతో పాటు కాలనీలో వాటర్ ప్లాంట్



ఏర్పాటు చేయిస్తామని, రానున్న మన ప్రభుత్వంలో వీటన్నింటిని తప్పక పూర్తి చేస్తామని మీకు హామి ఇస్తున్నామని అన్నారు. గతంలో పించను పొందాలంటే జన్మభూమి కమిటిలకు సలాములు కొట్టాల్సిన పరిస్థితి ఉండేదని, లేదంటే వారి పార్టీ జెండాను మోయాల్సిన పరిస్థితి ఉండేదని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అర్హతే ప్రమాణికంగా పించన్లు మంజూరు చేశారని, రూ.2.50 లక్షల కోట్లు సంక్షేమానికే అందచేశారన్నారు. సంక్షేమపథకాలు కొనసాగేందుకు వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని ప్రజలంతా మళ్లీ ఆదరించాల్సిన అవసరం ఉందని, ఓటు అడిగే హక్కు వైఎస్సార్సీపీకి మాత్రమే మెనిఫెస్టోలో ప్రకటించిన 99 శాతం హామిలను నెరవేర్చి మళ్లీ ధైర్యంగా ఓటు అడుగుతున్నామని అన్నారు. చంద్రబాబునాయుడు ఒక్కడే జగనన్నను ఎదుర్కొలేక పొత్తులు పెట్టుకునేందుకు ఢిల్లీ పెద్దలను, సినిమా యాక్టర్లను తీసుకొచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందంటే మన పాలన ప్రజలకు ఎలా ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలని, ఇన్నాళ్ల రాజకీయంలో చంద్రబాబునాయుడే కుప్పంలో ఇంటింటి ప్రచారం నిర్వహించాల్సిన పరిస్థితి వచ్చిందంటే మన ప్రభుత్వ పనితీరు ఎలా ఉందో మీరే అర్థం చేసుకోవాలని, తప్పకుండా రానున్న ప్రభుత్వంలో 175కు 175 స్థానాల్లో వైఎస్సార్సీ అభ్యర్థులను గెలిపించేలా ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని కోరారు.

# డెడ్ స్టోరేజ్ లో గండిపాలెం జలాశయం



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండల పరిధిలోని గండిపాలెం జలాశయం లో నీరు లేకపోవడంతో డెడ్ స్టోరేజ్ లో దర్శనం ఇస్తుంది జలాశయం పరిధిలో కుడి కాలువ ఉదయగిరి మండలంలోని కొన్ని గ్రామాలకు వరికుంటపాడు మండలంలోని కొన్ని గ్రామాలకు సాగునీరు అందించే విధంగా అప్పటిలో అధికారులు ప్రణాళికలు ఏర్పాటు చేశారు అసలే వేసవి కాలం మొదలు కావడంతో నీతికి రైతులు ఇబ్బంది పడే అవకాశం ఉన్నది అని గ్రామస్తులు అనుకుంటున్నారు


# ఉదయగిరి బ ర్ది ట్ మెమోరియల్ చర్చిలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరి బ ర్ది టీ మెమోరియల్ సెంట్నరీ బాపిస్ట్ చర్చిలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు ఏసుక్రీస్తు సిలువపై పలికిన ఏడు మాటలు ఏడుగురు ధ్యానం చేయడం జరిగింది ప్రత్యేక ప్రార్థనలు చేశారు ప్రజల రక్షణ కోసం యేసు తన జీవితం త్యాగం చేశారని చెప్పారు అందుకే ఈరోజు అందరూ ఉపవాస దీక్షలు చేసి క్రీస్తును భక్తిశ్రద్ధలతో పూజిస్తారు అన్నారు ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు జాషువా రమేష్ తదితరులు పాల్గొన్నారు

# చంద్రబాబు నాయుడు పై ఫైర్ అయినా అక్కి

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండలం వై. ఎస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అక్కి వెంకట్ రెడ్డి చంద్రబాబు నాయుడు 14సంవత్సరాలు ముఖ్య మంత్రి గా ఉండి ఏమి చైసింది లేదు. వై. ఎస్ జగన్మోహన్ రెడ్డి 5సంవత్సరాలలో 100కు 100%శాతం కులాలు, మతాలు చూడకుండా సంక్షేమ పథకాలు అందజేసినారు. 2024 లోకూడా జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి గా చేసుకుందాం. ఫ్యాన్ గుర్తు కి ఓటు వేసి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని , విజయసాయి రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం. అని అన్నారు



# నాయకుని గూడెం బస్సు పునర్దించాలని కోదాడ డిపో మేనేజర్ ని కలిసిన వాసవి క్లబ్ సభ్యులు

కూసుమంచి వాస్తవ తెలంగాణ:: కోదాడ మరియు నాయకం గూడెం ఆర్టీసీ బస్సు పునరుద్ధరణ కోసం కోదాడ డిపో మేనేజర్ ని కలిసి విజ్ఞాపన పత్రం అందించడం జరిగింది. అందుకు కోదాడ డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించడం జరిగింది. ఎన్నికల తర్వాత బస్ సౌకర్యం కల్పించడంపై దృష్టి పెడతామని కోదాడ డిపో మేనేజర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో బూర్లే వేలాద్రి నరసింహారావు రావు గారు మరియు కారం శెట్టి వెంకటేశ్వరరావు గారు పాల్గొనడం జరిగింది



# విజయసాయి రెడ్డికి జిల్లా సరిహద్దులు తెలియవు. చంచల బాబు



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి నియోజకవర్గంలోని ప్రతి పల్లెకు తాగునీరు అందిస్తామని ప్రకటించిన విజయసాయి రెడ్డికి జిల్లా సరిహద్దులు తెలుసా అంటూ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి పొన్నెబోయిన చంచల బాబు యాదవ్ ఎద్దేవా చేశారు. తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఐదు సంవత్సరాలుగా అన్ని రంగాలలో వెనుకబడిపోయిందని నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక పొరుగు రాష్ట్రాలకు వలస పోతుంటే మన రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలను పక్క రాష్ట్రాలకు పంపించిన ఘనత గౌరవ మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందని ఆయన అన్నారు. బిజెపి జనసేన తెలుగుదేశం పార్టీకూటమిని విజయాన్ని ఏ పార్టీ ఆపలేదని నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గం ఉమ్మడి నూతన అభ్యర్థి కాకర్ల సురేష్ అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నారని రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాబోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఉ దయగిరి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థిరాజగోపాల్ రెడ్డి సమక్షంలోరాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డిప్రతి గ్రామానికి తాగు సాగునీరు అందిస్తామని చెప్పడంహాస్యాస్పదంగా ఉందన్నారు. 40 సంవత్సరాలుగా ఉదయ నియోజకవర్గంలో అధికారం చాలా ఇస్తూతాగు తాగునీరు ఎందుకు ఇవ్వలేకపోయారు అని సూటిగా ప్రశ్నించారు. నందిపాడు నందవరం రోడ్డు, ఉదయగిరి నందిపాడు రోడ్డు, ఉదయగిరి బండగానపల్లి రోడ్డు,వింజమూరు ఆత్మకూరు రోడ్డు,సంఘం ఎస్ పేట రోడ్డు,ఇవన్నీ మేకపాటి సోదరులకు కనపడలేదా అని ప్రశ్నించారు. 40 సంవత్సరాలుగా ఉదయగిరి కి చేసిన సేవలు ఏమిటో అందరికీ తెలుసు అని ఈ ఐదు సంవత్సరాలలో ఆత్మకూరు ఉదయగిరి నియోజకవర్గ చేసిన సేవలు ఏమిటోనని తెలుసుకోలేనంత అమాయక ప్రజలు ఇప్పుడు లేరని గుర్తు పెట్టుకోవాలని ఆయన సూచించారు. ఎన్నికల నిబంధనవళి అమలులో ఉన్న కారణంగా ఉదయగిరి బస్టాండులో ఆవిర్భావ దినోత్సవం జరుపులేకపోయామని అయినప్పటికీ ఆవిర్భావ దినోత్సవం జరిపామని రాబోయే ఆవిర్భావ దినోత్సవం అధికారికంగా జరుపుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఉదయగిరి మండల అధ్యక్షులు బయన్న, మాజీ ఎంపీపీచేజర్ల సుబ్బారెడ్డి, మాజీ ఎంపీటీసీ ఇలారి ఆర్మ్ స్ట్రాంగ్ రాజు, ఎల్ సి

# నిజమైన వైఎస్సార్సీపీ మా వెంటే ఉంది :ఎమ్మెల్యే మేకపాటి



**పార్టీ మారుతున్న వారెందుకు మారుతున్నారో ప్రజలకు తెలుసు.**

మర్రిపాడు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):వైఎస్సార్సీపీలో ఉండి ఐదేళ్ల పాటు అధికారాన్ని అనుభవించి ఇప్పుడు కొందరు పార్టీ మారుతున్నారని, వారెందుకు పార్టీలు మారుతున్నారో ప్రజలందరికి తెలుసునని, అయినప్పటికి నిజమైన వైఎస్సార్సీపీ క్యాడర్ మా వెంటే ఉందని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. నందరంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మేకపాటి మీడియా అడిగిన పలు ప్రశ్నలకు సమాధానలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వారి వెంట ఉన్నవారని, గ్రామాల్లో ప్రతిపక్ష పార్టీలో ఉన్నవారినే తిరిగి పార్టీలో చేర్చుకుంటూ ఏదో అయిపోదుంటూ ప్రజల్లో చూపించేందుకే ఇలాంటివి చేస్తున్నారని, ఈ కాలంలో ప్రజలు వాటిని నమ్మే స్థితిలో లేరన్నారు. రెండుసార్లు మా సోదరుడు మేకపాటి గౌతమ్ రెడ్డి వెంట నడిచి ఆయనను గెలిపించి ప్రజాప్రతినిధిగా నిలబెట్టేందుకు తోడగా ఉన్న నాయకులంతా ఇప్పుడు మా వెంటే ఉన్నారని, పార్టీ కోసం నిజంగా కష్టపడిన నాయకులంతా మా వెంటే ఉన్నారని, అర్ధరాత్రి ఇళ్లకు వచ్చే వారితో జాగ్రత్తగా ఉండాలని మా నాయకులను సైతం ముందుగా హెచ్చరించుకున్నామని, ఇలాంటివి మరెక్కడైనా జరుగుతాయోకానీ జగనన్న ప్రభుత్వంలో జరగవని పేర్కొన్నారు. 58 నెలల కాలంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి సంక్షేమాన్ని అందచేశారని అన్నారు. వైఎస్సార్ చేయూత పథకం చేసిన సమయంలో ఎన్నికల కోడ్ కారణంగా ఆలస్యమవుతుందని ముందుగానే ప్రజలకు జగనన్న తెలియచేశారని, తప్పక సంక్షేమం పూర్తిగా అందచేయడం జరుగుతుందని, ప్రజాశీర్వాదంతో 175కు 175 స్థానాల్లో విజయం సాధిస్తామని పేర్కొన్నారు. ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే ముస్లీం మైనారిటిల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విశేషంగా కృషి చేశారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. నందవరం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ముస్లీం మైనారిటిలు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా అందచేస్తున్న ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే మేకపాటి పాల్గొన్నారు. తొలుత స్థానిక మసీదులో ప్రత్యేక ప్రార్ధనలల్లో పాల్గొన్నారు, మత పెద్దలను ఆయనను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా దువా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ముస్లీంలకు సముచితస్థానం కల్పించిందని అన్నారు. పాదయాత్రలో ముస్లీం సమస్యలను తెలుసుకున్న ఆయన అధికారంలోకి రాగానే వారికి అండగా నిలిచారన్నారు. ఉపముఖ్యమంత్రి పదవితో పాటు, కార్పోరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లుగా అవకాశం కల్పించారని గుర్తు చేశారు. ఉర్దూకు రాష్ట్ర రెండో అధికార బాష హెూదా కల్పించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. అనంతరం ఇఫ్తార్ లో ముస్లీంలతో కలసి సహపంక్తి భోజనం చేశారు.



**పట్టణంలో హెూరెత్తుతున్న పసుపులేటి ప్రచారం.**
**వ్యాపార వర్గాలకు అండగా ఉంటానన్న పసుపులేటి.**

# కావలి అభివృద్దే నా ధ్యేయం.

కావలి (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవడమే తన ప్రధాన లక్ష్మన్నారు స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి సుధాకర్. అందుకోసం అహర్నిశలు కష్టపడతానని వెల్లడించారు. ప్రజలంతా తనను దీవించాలని, ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. కావలి పట్టణంలోని ట్రంకు రోడ్డులో ఎన్నికల ప్రచారాన్ని ఆయన కొనసాగించారు. ప్రతి షాప్ కు వెళ్తూ మేనిఫెస్టోని వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా వ్యాపార వర్గాలు కూడా పసుపులేటి కి మద్దతు పలికారు. పార్టీలకు అతీతంగా స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగిన పసుపులేటి సుధాకర్ ని గెలిపించుకు తీరుతామని హామీ ఇచ్చారు. అనంతరం పసుపులేటి సుధాకర్ మాట్లాడుతూ... గడిచిన పదేళ్లుగా నియోజకవర్గంలో తాము చేస్తున్న అభివృద్ధి, సేవా కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. గెలిస్తే న్యాయం ఓడితే సాయం చేస్తానని 2019 ఎన్నికల్లో చెప్పానని... అదే హామీతో నియోజకవర్గంలో సొంత నిధులతో అభివృద్ధి చేస్తున్నానని చెప్పారు. తన సొంత మేనిఫెస్టోను గెలిచిన వెంటనే తన సొంత నిధులతో నియోజకవర్గంలో అమలు చేస్తానని వెల్లడించారు. అలానే వ్యాపార వర్గాలకు అన్ని విధాల అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ప్రజల్లో వస్తున్న స్పందనకు ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# పొంగులేటి ప్రసాద్ రెడ్డి మర్యాదపరకంగా కలిసిన నాగయ్య మరియు పల్లెబోయిన శ్రీనివాస్



కూసుమంచి వాస్తవ తెలంగాణ: హైదరాబాదు నివాసంలో ఖమ్మం జిల్లా నాయకులు పొంగలేటి ప్రసాద్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిగిన జుజ్జులరావుపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కణతాల నాగయ్య పల్లె బోయిన శ్రీనివాస%ం మ్మం జిల్లానాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి గారిని జుజ్జులరావుపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కణతాల నాగయ్య మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది... వారి దృష్టికి గ్రామంలో ఉన్న సిసి రోడ్ల నిర్మాణం పనులను మరియు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళను, రేషన్ కార్డులను ప్రతి ఒక పేదవాడికి అందించాలని అలాగే గ్రామంలో పెండింగ్లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని మరియు అధికారం పోగానే గోతికాడ నక్కల్లాగా కాంగ్రెస్ పార్టీలో లిచేరుదామని గ్రామంలో బిఆర్ఎస్లినాయకులు చూస్తున్నారనిలిఅటువంటి వారిని పార్టీలో చేర్చుకొని అసలైన కార్యకర్తలకు మనోభావాలను దెబ్బతీయొద్దని ప్రసాద్ రెడ్డి గారికి విన్నపించుకోవడం జరిగింది.. ఈ కార్యక్రమంలో నగేష్ , మరియు మల్లాయిగూడెం గ్రామ నాయకుడు పల్లెబోయిన శ్రీను పాల్గొనడం జరిగింది..

# నేడు గొల్లపల్లిలో ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి పర్యటన



చేజర్ల మార్చి 29 (వాస్తవ తెలంగాణ ప్రతినిధి)మండలంలో ఆత్మకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి 30వ తేదీ శనివారం మండలంలో పర్యటిస్తారని ఎమ్మెల్యే కార్యాలయం ప్రతినిధులు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. మొదట చేజర్ల మండలంలోని బోడిపాడు లోని కొండారెడ్డి నివాసంలో నాయకులు క్లస్టర్ ఇంచార్జిలతో సమావేశం నిర్వహిస్తారన్నారు. అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు గొల్లపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని తెలిపారు. రాత్రికి రంజాన్ మాసం సందర్భంగా చేజర్లలోని జామియా మసీదులో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఇఫ్తార్ విందులో కార్యక్రమాలు పాల్గొంటారని పేర్కొన్నారు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరు కావాలని వారు కోరారు.

# నిరుపేద కుటుంబానికి పది వేల రూపాయలు ఆర్థిక సహాయం



**కూనూరు సాయి కుమార్ గౌడ్**

రామన్నపేట - వాస్తవ తెలంగాణన్యూస్ :లిమండలంలోని బోగారం గ్రామానికి చెందిన ఏర్పుల ఇస్తారి(67) అనే వ్యక్తి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. విషయం ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ కి తెలియజేయగా వెంటనే స్పందించి నేనున్న అని ముందుకు వచ్చి మృతుడి కుటుంబానికి రూ. 10000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కూనూరు రాజు, కడారి దేవుడు, కూనూరు బక్కులు, మేడి కృష్ణ, బిఎన్ యాదవ్, జెల్ల శ్రీనివాస్, పబ్బు దనంజయ్, కూనూరు వెంకటేష్, గోగు సతీష్, బద్దుల మహేష్, కడారి అభి, ఎస్కే. మొహిన్, తదితరులు పాల్గొన్నారు

# పెంచిన కాన్వకేషన్ ఫీజును వెంటనే తగ్గించాలి

**-భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) డిమాండ్**



ఆర్మూర్ మార్చి 29 వాస్తవ తెలంగాణ న్యూస్ : ఏడు వందలు ఉన్న కాన్వకేషన్ ఫీజును ఐదు రెట్లు (3500) ల కు పెంచిన కాన్వకేషన్ ఫీజును వెంటనే తగ్గించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆర్మూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పత్రిక ప్రకటన ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆర్మూర్ డివిజన్ అధ్యక్షులు సిద్ధాల నాగరాజు మాట్లాడుతూ ఈనెల 26 తేదీన తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ పీజీ పాసైన విద్యార్థులు తీసుకునే కాన్సోల్డేటెడ్ మెమో, ఓడి, కాన్వకేషన్ మెమో లకు సంబంధించిన ఫీజులను 700 వందల నుండి 3500 లు అనగా ఒకేసారి ఐదు రేట్లు ఫీజులు పెంచడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. కాన్వకేషన్ ఫీజుకు సంబంధించి ఇతర యూనివర్సిటీలైన ఓయూ, కాకతీయ, శాతవాహన కన్నా అధికంగా తెలంగాణ యూనివర్సిటీ యంత్రాంగం కాన్వకేషన్ సంబంధించిన ఫీజులను పెంచడం దారుణం అని అన్నారు. కాన్వకేషన్ ఫీజుల పేరిట విద్యార్థుల పైన భారాన్ని మోపడం సరికాదని వెంటనే ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ బుర్ర వెంకటేశం గారు స్పందించి కాన్వకేషన్ ఫీజును తగ్గించాలని లేకపోతే ఎస్ ఎఫ్ ఐ గా భవిష్యత్తులో ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఆయన

# ప్రపంచంలోనే శక్తివంతమైన ఆయుధం చదువు

**జర్నలిజం లో గోల్డ్ మెడల్ సాధించడం అభినందనీయం**
**సూర్యాపేట జిల్లా ఎస్పీ బి కే రాహుల్ హెగ్డే**

సూర్యాపేట టౌన్, మార్చ్ 29 ( వాస్తవ తెలంగాణ న్యూస్ ) :ప్రపంచంలోనే శక్తివంతమైన ఆయుధం చదువు అని, మనం నిగ్రహాన్ని, ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా ఏదైనా వినగలిగి, నిలబడగలిగి, గెలవగలమనే సామర్థ్యం విద్య ద్వారానే సాధ్యమవుతుందని, జర్నలిజం లో డాక్టరేట్ పొందడమే కాకుండా బంటు కృష్ణ గోల్డ్ మెడల్ సాధించడం అభినందనీయమని సూర్యాపేట జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ బి కే రాహుల్ హెగ్డే ప్రశంసించారు. ఇటీవల జర్నలిజం లో పీహెచ్డీ పూర్తి చేసి డాక్టరేట్ పట్టా తో పాటు గోల్డ్ మెడల్ ను గవర్నర్ చేతుల మీదుగా అందుకుని అరుదైన ఘనత సాధించి సూర్యాపేట పేరును రాష్ట్రస్థాయిలో విస్తరింపజేసిన ప్రముఖ కవి, రచయిత, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బంటు కృష్ణను అదనపు ఎస్పి మేక నాగేశ్వరరావు తో కలిసి శాలువా కప్పి సన్మానించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యను ఆర్జించి విజ్ఞానవంతులై ప్రపంచ మేధావిగా గుర్తించబడ్డ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని ఎలాగైనా డాక్టరేట్, గోల్డ్ మెడల్ సాధించాలని నిరంతర తపన పట్టుదలతో తాను కన్న కలలను నిజం చేసుకోవడం అందరికీ సాధ్యం కాదని, తన గోల్ రీచ్ అయ్యేవరకు నిరంతర తపన పట్టుదలతో కొనసాగడం అభినందించదగ్గ విషయం అన్నారు. అవిరళకృషి, నిరంతర సాధన ద్వారా ప్రతివారు కూడా విద్యలో అగ్ర శిఖరాలకు చేరుకోవచ్చు అని సూచించారు. ప్రతివారు కూడా చదువుతోపాటు సంస్కారం, మానవత్వం కలిగి ఉండాలని, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని ఆయన కోరారు. సంపద కంటే చదువు ముఖ్యమైనదని, సంపదను నిరంతరం మనం కాపాడుకోవాల్సి వస్తుందని, చదువు మాత్రం మనల్ని కాపాడుతుందని, చదువు ద్వారా సంపాదనే కాకుండా కీర్తి ప్రతిష్టలు కూడా వస్తాయని వివరించారు. డాక్టర్ కృష్ణ ను సన్మానించిన పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నగేష్లిజర్నలిజం లో పిహెచ్డి పూర్తి చేసి డాక్టరేట్ పట్టాతో పాటు గోల్డ్ మెడల్ సాధించి డాక్టర్ బంటు కృష్ణ తనకే కాకుండా సూర్యాపేటకు కూడా పేరు, ప్రఖ్యాతులు తెచ్చి పెట్టడం మనందరికీ గర్వకారణం అని పద్మశాలి సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి, టైలర్స్ అసోసియేషన్ సూర్యాపేట పట్టణ అధ్యక్షుడు దూలం నగేష్ అన్నారు. డాక్టరేట్, గోల్డ్ మెడల్ సాధించిన డాక్టర్ బంటు కృష్ణను ఆయన ఘనంగా సన్మానించి మాట్లాడారు. తాను పెట్టుకున్న లక్ష్యాన్ని సాధించడంలో బంటు కృష్ణ విజేత అయ్యాడని, సూర్యాపేట ప్రాంతానికి గోల్డ్ మెడల్ రావడం చాలా గొప్ప విషయం అని, ఇలాంటి ఘనత సాధించి సూర్యాపేట గొప్పదనాన్ని దేశవ్యాప్తంగా చాటిన బంటు కృష్ణను అభినందించడం ప్రతివారు బాధ్యతగా భావించాలని ఆయన కోరారు. ఇంకా టైలర్స్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్







పాల్గొన్నారు. లిప్రకృతి ఒడిలో- పచ్చదనం మధ్య బంటు కృష్ణను సన్మానించిన గిరిజనులులివారు విద్య గురించి అంతంత మాత్రమే తెలిసిన గిరిజనులు. పొద్దున లేస్తే పొలం పనులకు వెళ్లే అమాయక, శ్రామిక జీవులు. సూర్యాపేటకు చెందిన విలేఖరి డాక్టర్ బంటు కృష్ణ గోల్డ్ మెడల్ సాధించాడని సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న తుంగతుర్తి నియోజకవర్గం దోన బండ తండ, గుడి తండ గిరిజనులు కృష్ణను ఎలాగైనా సన్మానించాలని ఫోన్ చేసి తమ తండాకు రావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. వారి ఆహ్వానాన్ని స్వాగతించి డాక్టర్ బంటు కృష్ణ దంపతులు తండాకు వెళ్లడం, ప్రకృతి ఒడిలో పచ్చని పొలాల వద్ద శాలువా కప్పి రాధాకృష్ణుల మేమంటో బహుకరించి కల్మషం లేని తమ మానవతా హృదయ తత్వాన్ని చాటుకోవడం నిజంగా జీవితంలో మరువలేని, మరపురాని ఒక గొప్ప విషయం. నిత్యం వ్యవసాయంతో తాము ఎంతో కష్టపడుతున్నామని, తమలాగా తమ పిల్లలు కూడా కష్టపడవద్దని చదివిస్తున్నామని, విద్యలో గోల్డ్ మెడల్ సాధించి అగ్ర శిఖరాలకు చేరుకొన్న డాక్టర్ కృష్ణ తమ పిల్లలకు ఒక రోల్ మోడల్ లాగా ఉండటానికి, తమ పిల్లలను చదువులో బాగా ప్రోత్సహించడానికి ఇలాంటి కార్యక్రమం చాలా ఉపయోగపడుతుందని భావోద్వేగాల మధ్య గిరిజనులు చెప్పడం, ఇంత గొప్ప అనుభూతిని కలిగించిన గిరిజనుల మమతాను రాగాలు మరువలేనివని కళ్ళు చమర్చడం మాటలకందని పరిణామం. సన్మానించడం చిన్నదైనా కావచ్చు, పెద్దదైన కావచ్చు కానీ విద్యలో గోల్డ్ మెడల్ సాధించారని, అది చాలా గొప్పదని తెలుసుకొని తమ తండాకు పిలిపించి ఆత్మీయ సత్కారం అందించిన విషయం మాత్రం జీవితంలో మర్చిపోలేని ఓ గొప్ప సంఘటన గా అభివర్ణించవచ్చు. ఈ ఆత్మీయ ఆనంద సత్కారంలో పాత్ లోత్ ప్రవీణ్ నాయక్ -, బావ్ సింగ్, బాలాజీ నాయక్- పూలమ్మ, బానోత్ రాములు నాయక్ -, రవి నాయక్, చందు నాయక్, సమంత, నిత్యశ్రీ, పండు, సుష్మ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి మరియు ఆర్మూర్ నూతన మున్సిపల్ చైర్ పర్సన్



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన పొద్దుటూరు వినయ్ కుమార్

ఆర్మూర్ మార్చి 29 వాస్తవ తెలంగాణ న్యూస్ :తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్ నివాసంలో ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జ పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల్ దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్ మరియు ఆర్మూర్ మాజీ మున్సిపల్ ఛైర్మెన్ లు సంజయ్ సింగ్ బబ్లు , పండిత్ పవన్ , మున్సిపల్ వైస్ చైర్మన్ షైక్ మున్నాభాయ్, అలాగే ఆర్మూర్ పట్టణ కౌన్సిలర్లు ఇట్టేది నర్సా రెడ్డి,శాల ప్రసాద్ ,రవి గౌడ్ ,ఆకుల రాము , ఎస్ ఆర్ రమేష్ ,అథిక్ , ఫయాజ్ , ఇంత్యజ్ ,కొంతం మంజుల మురళి ,వనం శేఖర్ ,శివ , డార్లింగ్ రమేష్ ,తాటి హన్మాండ్లు ,రంగన్న ,బాదం రాజ్ కుమార్,రింగుల భూషణ్ ,మరియు ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు సాయి బాబా గౌడ్ ,ఆర్మూర్ పట్టణ నాయకులు అజ్జు భాయ్, ఫాయిామ్ భాయ్ ,మారుతి రెడ్డి ,రాజు భాయ్ , రవీందర్ రెడ్డి ,జిమ్మీ రవి గారు,భుపేందర్ , హాబీబ్ ,మెహమూద్ అలీ ,ఎస్.కె బబ్ల్యూ ,శ్రీకాంత్ మరియు నాయకులు కలవడం జరిగింది. ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో ఆర్మూర్ పట్టణ పాలకవర్గం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మునిసిపల్ నూతన భవనానికి మరియు అభివృద్ధి పనులకు నిధులను కేటాయించలని మెమోరాండం ఇవ్వడం జరిగింది. దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలోనే నిధులను

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028